AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 132 | ఆదివారం 31, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

వివరాలు 2లో..

- అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉండాల్సిందే
- రైతుబంధు, పింఛన్లపై అపోహలు వద్దు
- పథకాలు అందరికీ అందుతాయి...
- ప్రజాపాలన సరళిపై అధికారులతో ఆరా..
- దరఖాస్తుదారులు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పడొద్దు
- దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు

ప్రజా పాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధిపొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని సీఎం అన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.



వివరాలు 2లో..

# ఇవి గాలి లెక్కలు కాదు..

## రికార్డ్స్‌లో ఉన్నదే చూపిస్తున్నాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



## అమెరికాలో విషాదం..

అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ కుటుంబం అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మసాచుసెట్స్ రాష్ట్రంలోని డోవర్ పట్టణంలోని తమ బంగ్లాలో భార్యాభర్తలు, 18 ఏండ్ల యువతి నిర్జీవంగా కనిపించారు. మృతులను రాకేశ్ కమల్ (57), టీనా (54), అరియానా (18)గా గుర్తించారు. రాకేశ్ మృతదేహం దగ్గర తుపాకీ లభ్యం కావడంతో వీరి మరణం వెనుక పలు అనుమానాలు వస్తున్నాయి.

# ఆధునిక అయోధ్యకు అంకురార్పణ

- రాముడి ప్రాణ ప్రతిష్ట కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది
- దేశం కోసం నవ సంకల్పం తీసుకోవాలి
- తొలి అమృత్ భారత్ రైలు అయోధ్య నుంచి ప్రయాణిస్తోంది
- అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

వివరాలు 2లో..



ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అయోధ్యలో ఆధునిక హంగులు, రామమందిర చిత్రాలతో పునరుద్ధరించిన అయోధ్య రైల్వేస్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. ఆయన వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ విశేషాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధానికి వివరించారు. 8 రైళ్లకు పచ్చజెండా.. అనంతరం ప్రధాని మోడీ రెండు అమృత్ భారత్, ఆరు వందే భారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

## రాజీనామా వార్తలపై క్లారిటీ ఇచ్చిన గవర్నర్ తమిళిసై



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తన పదవికి రాజీనామా చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై స్పందించారు. గవర్నర్‌గా తాను సంతోషంగానే ఉన్నానని, రాజీనామా చేస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు అని స్పష్టం చేశారు. నిరాధారమైన వార్తలను ప్రచారం చేయవద్దని కోరారు. ఏదైనా నిర్ణయం ఉంటే తానే తెలియజేస్తానని అన్నారు. తూత్తుకుడి నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వచ్చిన వార్తలు కేవలం ప్రచారం మాత్రమేనని గవర్నర్ తమిళిసై అన్నారు. ప్రధాని మోదీ, రాముడి దయతో గవర్నర్‌గా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. తాను ఢిల్లీ వెళ్లలేదని.. ఎవరినీ రిక్వెస్ట్ చేయలేదని తెలిపారు. తూత్తుకుడి వరదల వల్ల ప్రభావితం అయ్యినందున అక్కడి వెళ్లి చూసివచ్చా తప్ప.. ఎన్నికల్లో పోటీ చేయట్లేదని స్పష్టం చేశారు. తాను ఇక్కడే ఉంటానని.. ప్రజలతో కలిసి పనిచేయడానికి ఇష్టపడతానని స్పష్టం చేశారు..



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ డీఎస్పీ నళిని

వార్త 2లో

## పథకాలు అర్హులకు అందిస్తాం..అమలు కాస్త ఆలస్యం కావొచ్చు



వివరాలు 2లో..



## బడిలేని పంచాయతీ ఉండొద్దు

వార్త 2లో

# ఇది ప్రజల ప్రభుత్వం

- ప్రజా పాలన చేస్తాం
- త్వరలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు
- కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణ, ప్రయాణికులకు సౌకర్యానికి పెద్దపీట
- ఆర్టీసీ సిబ్బంది, బస్సులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదు
- మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 6 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం
- మంత్రి పొన్నం ప్రభాకర్

మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 6 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజా పాలన చేస్తామని తెలిపారు. ఆర్టీసీ బకాయిలను వీలైనంత తొందరగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేదర్ విగ్రహం వద్ద 80 నూతన బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.



వివరాలు 2లో..

# సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉండాల్సిందే

రైతుబంధు, పింఛన్లపై అపోహలు వద్దు

పథకాలు అందరికీ అందుతాయి...

ప్రజాపాలన సరళిపై అధికారులతో ఆరా..

దరఖాస్తుదారులు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పడొద్దు

దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రజా పాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధి పొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని సీఎం అన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజల్లో స్పందనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేకుండా అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన క్యాంపుల్లో దరఖాస్తుదారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు మరోసారి స్పష్టంగా సూచించారు

# ఇవి గాలి లెక్కలు కాదు..

రికార్డ్స్‌లో ఉన్నదే చూపిస్తున్నాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి :

బీటీపీఎస్‌ను పరిశీలించడానికి, అవగాహన చేసుకోవడానికి, రివ్యూ రూపేనా తెలుసుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ..విద్యుత్ సెక్టార్‌ను గత ప్రభుత్వం అప్పుల ఊబిగా మార్చిందని విమర్శించారు. అన్ని శాఖలలో అంది వచ్చిన కాడికి అప్పులు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.81514 కోట్ల అప్పులు చేసిందన్నారు. ప్రభుత్వం నుండి డిస్కంలకు రూ.28000 కోట్ల బకాయి పడి ఉన్నామన్నారు. తాము ఉంటేనే కరెంట్ సాధ్యం అని చెప్పిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిందన్నారు. విద్యుత్ కొనడానికి 30 వేలకోట్ల రూపాయల 59580 కోట్ల పవర్ పరిచేజ్ మీద అప్పు చేసిందన్నారు. రాష్ట్ర విబజన నాటికి రూ.7250 కోట్ల బకాయి మాత్రమే ఉందన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం

ప్రజా పాలన చేస్తాం

తర్వలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు

కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణ, ప్రయాణికులకు సౌకర్యానికి పెద్దపీట

ఆర్టీసీ సిబ్బంది, బస్సులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదు

మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 6 కోట్ల మంది మహిళలుకు ఉచిత ప్రయాణం

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 6 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజా పాలన చేస్తామని తెలిపారు. ఆర్టీసీ బకాయిలను వీలైనంత తొందరగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేదర్ విగ్రహం వద్ద 80 నూతన బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణ, ప్రయాణికులకు సౌకర్యానికి పెద్దపీట వేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ ఓఆర్ వంద శాతానికి చేరుకుందని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాలపై సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించామని వెల్లడించారు. త్వరలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకుంటున్నాని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కీలక పాత్రపోషించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కీలక పాత్రపోషించిందన్నారు. ఆర్టీసీ సిబ్బంది, బస్సులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. బస్సులు ఓవర్‌లోడ్ అవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వాటిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పురుష ప్రయాణికుల విషయంలో ప్రత్యేక ఏర్పాట్లకు సంబంధించి ఆలోచిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుంచి 20 రోజుల్లో రోజుకు 30 లక్షల మంది ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. తర్వలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని, వాటిలో 500 హైదరాబాద్‌కు, మరో 500 బస్సులను జిల్లాలకు కేటాయించామన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ డీఎస్పీ నళిని

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ డీఎస్పీ నళిని శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆమె వివిధ అంశాలపై చర్చించారు. ఉద్యమం సమయంలో తెలంగాణ కోసం నళిని తన డీఎస్పీ పదవికి రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నళిని పేరును ప్రస్తావించారు. పోలీసు అధికారులతో జరిగిన సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యోగం వదులుకున్న నళినికి తిరిగి డీఎస్పీ ఉద్యోగం ఇవ్వాలని లేదంటే అదే స్థాయి ఉద్యోగం ఇవ్వా లని ఆదేశించారు. కానీ తాను ప్రస్తుతం పూర్తి ఆధ్యాత్మిక చింతనతో ఉన్నానని.. తాను ఫిట్ కూడా కాదని.. అందుకే ఉద్యోగాన్ని తిరస్కరిస్తున్నట్లు నళిని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ముఖ్యమంత్రిని ఆమె కలుసుకోవడం ప్రాధాన్యత సంతరిం చుకుంది.

# పథకాలు అర్హులకు అందిస్తాం..అమలు కాస్త ఆలస్యం కావొచ్చు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ పథకాలు అర్హులకు అందిస్తామని వీటి అమలు కాస్త ఆలస్యం కావొచ్చు కానీ తప్పకుండా చేసి తీరుతా మని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని వాపోయారు. అందుకే సంక్షేమ పథకాల అమలు కొంత ఆలస్యం కావొచ్చు.. కానీ వాటిని అమలు చేయడం మాత్రం పక్కా అన్నారు. దుబారా ఖర్చులు మానివేస ప్రజల అవసరాలు తీరేలా పరిపాలన కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అన్ని వనరులు ఉన్నాయనిౌనీ పాలనాపరమైన ఇబ్బందుల వల్ల గత ప్రభుత్వ హయాంలో గాడి తప్పిందన్నారు. మంత్రులం అందరం సమన్వయం చేసుకొని ముదుకు సాగుతున్నామని.. కొద్దిరోజుల్లో ప్రజలతో శభాష్ అనిపించుకునేలా పాలన సాగిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మంలో మంచి మార్పు వచ్చిందని ఇక్కడి ప్రజల కోరికలు తీరుస్తామని మాట ఇచ్చారు. నిర్బంధ అవినీతి అశాంతి నియంత పాలనను అసెంబ్లీ ఎన్నికల్లో తరిమి కొట్టారన్నారు. ఎన్నికల్లో తనను గెలిపించినందుకు ప్రజలందరికీ మరోసారి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు.

# ఆధునిక అయోధ్యకు అంకురార్పణ



రాముడి ప్రాణ ప్రతిష్ట కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది

దేశం కోసం నవ సంకల్పం తీసుకోవాలి

తొలి అమృత్ భారత్ రైలు అయోధ్య నుంచి ప్రయాణిస్తోంది

అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అయోధ్యలో ఆధునిక హంగులు, రామమందిర చిత్రాలతో పునరుద్ధరించిన అయోధ్య రైల్వేస్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. ఆయన వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ విశేషాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధానికి వివరించారు. 8 రైళ్లకు పచ్చజెండా.. అనంతరం ప్రధాని మోడీ రెండు అమృత్ భారత్, ఆరు వందే భారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు అమృత్ భారత్ రైల్లోకి వెళ్లి విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు.

**రాముడి ప్రాణ ప్రతిష్ట కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది**

అయోధ్య: అయోధ్యలో జనవరి 22వ తేదీన జరగనున్న శ్రీరాము ప్రాణ ప్రతిష్ట కోసం ప్రపంచ దేశాలు ఎదురుచూస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇఆవళ అయోధ్యలో వాల్మీకి విమానాశ్రయాన్ని ప్రారంభించిన తర్వాత ఆయన బహిరంగ సభలో మాట్లాడారు. ప్రపంచంలో ఏ దేశమైనా అభివృద్ధిలో కొత్త స్థాయికి చేరాలంటే, ఆయా దేశాలు తమ వారసత్వాన్ని మరిచిపోరాదు అని ప్రధాని అన్నారు. ఇన్నాళ్లూ రామ్ లల్లా ఓ టెంట్ కింద ఉన్నారని, ఇప్పుడు ఆయనకు పక్కా ఇళ్లు వచ్చిందన్నారు. తమ సర్కారు 4 కోట్ల మంది పేదలుకు పక్కా ఇళ్లు అందజేసిందన్నారు. అయోధ్య ధామ్ నిర్మాణం ప్రతి రామ భక్తుడికి అంకితం అవుతుందన్నారు. దేశం కోసం నవ సంకల్పం తీసుకోవాలన్నారు. జనవరి 22వ రోజున దేశ ప్రజలందరూ తమ ఇండ్లల్లో రామ జ్యోతిని జ్వలించాలని కోరారు. దీపావళి వేడుకను నిర్వహించుకోవాలన్నారు. రామాలయ నిర్మాణం ప్రారంభమైన తర్వాత ప్రజలు తమ వీలుకు తగినట్లు అయోధ్యను విజిట్ చేయాలని కోరారు. తొలి అమృత్ భారత్ రైలు అయోధ్య నుంచి ప్రయాణిస్తోందన్నారు. ఆధునిక అయోధ్యకు అంకురార్పణ జరిగిందన్నారు. వారసత్వం మనకు సరైన మార్గం చూపుతుందని తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నాగార్జున దంపతులు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ సినీ హీరో అక్కినేని నాగార్జున, అమల దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి చేరుకున్న నాగార్జున దంపతులు రేవంత్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సామజిక మాద్యమాలలో వైరల్ అవుతున్నాయి.

# మెగా డీఎస్సీతో టీచర్ల భర్తీకి చర్యలు : సీఎం రేవంత్

మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీకి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యాశాఖపై సచివాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని రేవంత్ స్పష్టం చేశారు. బడిలేని పంచాయతీ తెలంగాణలో ఉండొద్దన్నారు. రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తండా అయినా తప్పకుండా ఓ ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందేనన్నారు. ఏ ఒక్క బాలుడు, బాలిక చదువుల కోసం ఇతర గ్రామాలు, పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఉండొద్దన్నారు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలలను తెరిపించాలని ఆదేశించారు.

# బడిలేని పంచాయతీ ఉండొద్దు

డీఎస్సీ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలో సమస్యలను పరిష్కరించాలి

విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బడి లేని పంచాయతీ తెలంగాణలో ఉండొద్దని హైదరాబాద్లోని సచివాలయంలో శనివారం జరిగిన విద్యాశాఖ సమీక్షలో అన్నారు. 'రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తాండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే. ఏ ఒక్క బాలుడు గానీ, బాలిక గానీ చదువుకై ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలను తెరిపించాలి. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందే' అని రేవంత్ రెడ్డి ఆదేశంచారు. దీనికోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీకి చర్యలను తీసుకోవాలని రేవంత్రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ కాళీలను భర్తీ చేయడానికి డీ.ఎస్.సి నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు, మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలలో ఉన్న అవాంతరాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విద్యాలయాలకు విద్యుత్తు బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ సూచనలను చేశారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటుచేయడానికి ఉన్న మార్గాల గురించి అధికారులను తగిన ఆదేశాలను జారీ చేశారు.

**ఉమ్మడి జిల్లాకో స్కిల్ యూనివర్సిటీ**

%రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. నేడు డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యా శాఖ కు చెందిన పలు అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రో.లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యా శాఖ దేవసేన, సి.ఎం.ఓ అధికారులు శేషాద్రి, షా-నవాజ్ కాసీం తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎం మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యంగల ఉద్యోగాలను సాధించేవిధంగా ఈ స్కిల్ యూనివర్సిటీలుండాలని అన్నారు. వీటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘ కాల కోర్సులను ప్రవేశ పెట్టాలని పేర్కొన్నారు. ఈ విషయంలో గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న ఈ విధమైన స్కిల్ యూనివర్సిటీలని అధ్యయనం చేయాలన్నారు. కొడంగల్ నియోజక వర్గంతోపాటు తొమ్మిది జిలాల్లో ఈ స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలనిఅన్నారు. ఇందుకుగాను, విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీ వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సి.ఎస్ ను ఆదేశించారు.





# అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తూ “అహం బ్రహ్మాస్మి” అంటున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్-బుసిరెడ్డి పాండురంగారెడ్డి...









## నేనున్నానంటూ భరోసా కల్పించడం,మనోధైర్యం....

## మానవ సేవే మాధవ సేవ అంటూ మానవత్వంలో ప్రత్యేకత చాటుతూ...

## అండగా వుంటు అన్ని విధాలా ఆదుకుంటా అని చేయూతనందిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి....

అక్షిత : తిరుమలగిరి (సాగర్)

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,తిరుమలగిరి మండలం, నేతాపురం గ్రామవాస్తవ్యులు అయినటువంటి బొలిగోర్ల నరసింహ యాదవ్ గారి వయస్సు 70 సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియగానే ఆ కుటుంబానికి చేయూతగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలిపారు... సంప్రదించవలసినదిగా కోరడమైనది. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది...దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న, మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే. భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు,నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# మార్నింగ్ వాక్ భాగంలో ప్రధానమైన సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి





వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి

శనివారం మార్నింగ్ వాక్ లో బాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ, న్యూ వెంకటరమణ కాలనీ, శ్రీ వెంకటరమణ కాలనీ నందు కాలనీ వాసులచే కలిసి పాదయాత్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దానిలో బాగంగా ఇట్టి కాలనీ నుంచి సాగర్ హైవే వరకు రెండు ప్రధాన రోడ్లు ఉండడం జరిగింది అని తెలిపారు. అవి ప్రస్తుతం దెబ్బతినడం జరిగింది అని తెలిపారు. కావున నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే పార్క్ స్థలం ఉందని తెలిపారు. కావున అట్టి పార్క్ అన్యాక్రాంతం కాకుండా ఉండడానికి పార్క్ చుట్టూ కాంపౌండ్ వాల్ చుట్టాలి అని తెలిపారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ. తప్పకుండా నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే పార్క్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని .ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా,కాలనీవాసులు యాదవ్ రెడ్డి,నవీన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు అభయహస్తం దరఖాస్తులను సమీప ప్రజా పాలన కేంద్రాలలో సమర్పించండి : కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శనివారం రోజు కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులోని కమ్యూనిటీ హాలు (బస్తీ దవాఖాన) ఆవరణలో, అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో, కొత్తగూడ కమ్యూనిటీ హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తు స్వీకారణ కేంద్రాలకి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సందర్శించారు . దరఖాస్తు స్వీకారణ ప్రక్రియను దగ్గర ఉండి పర్యవేక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కూడా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందేలా చూడటం ప్రజా ప్రతినిధుల, అధికారుల, నాయకుల బాధ్యత అని అన్నారు. జనవరి 6 వ తారీకు వరకు ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తు స్వీకారణ కార్యక్రమం జరుగుతుందని కావున దరఖాస్తు పత్రాన్ని ఇంటి వద్దే పూర్తి చేసి, సంబంధిత పత్రాలు జతచేసి, కేంద్రాలలో అధికారులకు అందించి, రసీదు పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హమీద్ పటేల్ తో బాటుగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అధికారులు ఉన్నారు.



# మాస్టర్ మైండ్ స్కూల్లో 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ గోపనపల్లిలో ఉన్న మాస్టర్ మైండ్స్ స్కూల్లో నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ %జూ% పాల్గొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ తర్వాత భేరి రామచంద్ర యాదవ్ గారు మాట్లాడుతూ చదువు ఒక గొప్ప ఆశయంతో కొనసాగించాలని మీ ఆశయం మీరు నెరవేర్చుకోవాలని దానికి అనుగుణంగా శ్రమించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభం జరగాలని అందరూ ఆనందంగా ఉండాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యానికి మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలకు విద్యార్థులకు మరియు దేశ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ ప్రదీప్, ప్రశాంత్, స్వప్న, జయ, అమరిన్, లత, స్వర్ణ కుమారి, సునీత, భారతి, వసంతి, అంజలి,రమ్య మరియు సినీ దర్శకుడు పెద్దరాజుల మధు, యాక్టర్ శ్రీ యాదవ్, సినీ దర్శకుడు తలారి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు...నెక్కొండ ఎస్ఐ షేక్ జానీపాషా



అక్షిత న్యూస్ నెక్కొండ

2023 సంవత్సరానికి ముగింపు చెబుతూ 2024 లోకి స్వాగతం చెబుతున్న నెక్కొండ మండల ప్రజలకి ముందుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు. ప్రతి ఒక్కరు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో. నూతన సంవత్సరంలో ఆనందం గా ఉండాలని కోరుకుంటు నూతన సంవత్సరం లోకి అడుగుపెడుతున్న ప్రజలు సంతోషంగా ఉండాలి నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుటుంబ సభ్యుల తో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని,మద్యం సేవించి అతివేగంతో వాహనాలను నడప రాదని, ఏదైనా ప్రమాదం జరిగినట్లు అయితే దాని నష్టం చాలా పెద్దది ఉంటుందని తాత్కాలిక ఆనందం కోసం ప్రయత్నిస్తే ప్రమాదం జరిగి ప్రాణం కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు అదే విధంగా మనం చేసే విపరీతమైన చర్యల వలన మీకు కాదు కొన్ని సందర్భాల్లో పక్క వారి జీవితాల్లో విషాదం నింపిన వారవుతారు మీ జీవితాన్ని మీరే చేతులారా నాశనం చేసుకున్న వారవుతారు,మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబ మీ భవిష్యత్తు ఉంటుందని బాధ్యత రహిత కుటుంబ సభ్యుడిగా ఉండాలని మద్యం సేవించి ఇష్టానుసారంగా రోడ్లపై వ్యవహరించకూడదని డిజె సౌండ్ తో పక్కవారిని ఇబ్బందికి గురి చేయకూడదని నూతన సంవత్సర వేడుకలు విషాదంగామారకుండా సరదా,సంతోషాలతో కుటుంబ సభ్యులు మధ్య నిర్వహించుకోవాలని నెక్కొండ ఎస్ఐ షేక్ జానీపాషా ప్రజలను కోరారు.

# ప్రజా పాలనా ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల కేంద్రాల పరిశీలన లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శనివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ 108 డివిజన్ పరిధిలోని సెంటర్లలో ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్, జెపి నగర్ కమిటీ హాల్ ,మయూరి నగర్ వార్డ్ ఆఫీస్ ,నడిగడ్డ తండా బంజారా భవనంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కొరకు ఏర్పాటు చేసిన దరఖాస్తు కేంద్రాలను సందర్శించి నోడల్ అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసు కోవాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి విరేందర్ గౌడ్ , ముద్దంగుల తిరుపతి,బికే సత్తిరెడ్డి, సాంబశివరావు, నల్లమల రమేష్, దేవా నాయక్,మాన్య నాయక్ బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# సంకష్ట హర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్





ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి

శనివారం సంకష్ట హర చతుర్థి సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుటుంబ సమేతంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఆంజనేయునికి, వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం హోమంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, ఆలయ ఈ ఓ శ్రీనివాస్ శర్మ మరియు ఆలయ ధర్మకర్తలు,అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ ధర్మకర్తలు ఛాతిరి మధుసాగర్, అంజి రెడ్డి, బబ్బూరి ఆనంద్ గౌడ్, శ్రీనివాస్యాదవ్, మధుసూదన్ రెడ్డి,మేకల యాదగిరి, సురేష్ గౌడ్ మరియు అర్చకులు పాల్గొన్నారు.

# 20 24 తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరానికి హాజరైన జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





శనివారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ రంగస్థలం కళాకారుల ప్రాంగణం వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2024 తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్.ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి అనంతరం 2024 తెలుగు నూతన తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్ ఆర్ వి కేమూర్తి, ఎన్జీవోస్ కాలనీ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్లు, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ కృష్ణదిశేషు, గో రక్షక్ యాదగిరి రావు, జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్, జడ్జ్ కృష్ణమూర్తిగారు, నారాయణ రావు, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, వర్ధిని, నరసింహారెడ్డి, రమేష్, మనోహర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జూడో లో బంగారు పథకం సాధించిన దేషయిపేట విద్యార్థి

వరంగల్, అక్షిత బ్యూరో: దేశయిపెట ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి కరీంనగర్ జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 ఇయర్స్ జూడో పోటీలలో 81 కిలోల బాలుర విభాగంలో ఎన్ అరవింద్ ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. జాతీయ స్థాయి పోటీలు జనవరి మొదటి వారంలో పంజాబ్లో జరగనున్నాయి ఎన్ అరవింద ను కరీంనగర్ డివో ఎస్ఎఫ్ఐ సెక్రెటరీ రాష్ట్రస్థాయి జూడో సెక్రెటరీ అదేవిధంగా జెఎఫ్ఐ ట్రెజరర్ కైలాష్ యాదవ్ గవర్నమెంట్ హై స్కూల్ దేశాయిపేట పీఈటి కన్నబోయిన నిశాంత్ యాదవ్ విద్యార్థిని అబి అందించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# ప్రజాస్వామ్యానికి చేటు పెగాసస్




ఇజ్రాయెల్‌కు చెందిన 'పెగాసస్' నిఘా సాఫ్ట్‌వేర్‌తో కేంద్ర ప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడిందన్న ఆరోపణలకు తాజాగా బలం చేకూరింది. ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లతో దేశంలోని ప్రముఖుల ఐఫోన్లను లక్ష్యంగా చేసుకున్నారంటూ యాపిల్ సంస్థ నుంచి ముందస్తు అప్రమత్తతతో కూడిన హెచ్చరిక సందేశాలు అక్టోబర్‌లో వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు భారతీయ జర్నలిస్టులు అనుమానించి తమ ఫోన్లను ల్యాబ్ పరీక్షలకు పంపగా, అవి 'పెగాసస్ స్పైవేర్' హ్యాకింగ్‌కు గురయ్యాయని అందులో తేలడం దిగ్భ్రాంతి కలిగించింది. తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షల్లో ఈ విషయం నిర్ధారణ అయిందని లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ' ప్రకటించడం కలకలం రేపింది.ఐఫోన్లకు పొరపాటున ముందస్తు హెచ్చరికలు వచ్చాయని యాపిల్ సంస్థ అప్పట్లో ఇచ్చిన వివరణ తప్పు అని ఈ ఘటనతో తేలిపోయింది. తమ నిఘా సాఫ్ట్‌వేర్‌ను కేవలం సార్వభౌమ దేశాల ప్రభుత్వాలకే విక్రయిస్తామని, వ్యక్తులకు, ప్రైవేట్ సంస్థలకు విక్రయించమని ఇజ్రాయెల్‌కు చెందిన పెగాసస్ సంస్థ స్పష్టంగా పేర్కొంది. భారత్‌కు చెందిన నిఘా విభాగం సైతం ఇదే సంస్థ నుంచి హార్డ్‌వేర్‌ను 2017లో కొనుగోలు చేసినట్టు మన దేశ వాణిజ్య గణాంకాల్లో వెల్లడైంది. ఈ నిఘా సాఫ్ట్‌వేర్ సాయంతో మన దేశంలోని ప్రముఖ విపక్ష సభ్యులు, అనుమానిత స్వపక్ష రాజకీయవేత్తలు, సామాజిక కార్యకర్తలు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేస్తున్నట్లు సంచలన కథనాలు వెలువడ్డాయి. వారి వ్యక్తిగత సంభాషణలు, గోప్యంగా ఉండాల్సిన ఇతర సమాచారాన్ని అధికార వర్గాలు భారతీయ చట్టాలకు వ్యతిరేకంగా సేకరించాయని 2021 జూలైలోఅంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించడం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

'ది వైర్' వార్తా సంస్థ వెబ్‌సైట్ ఎడిటర్ సిద్దార్థ్ వరదరాజన్, ఆర్గనైజ్డ్ క్రైమ్స్ అండ్ కరప్షన్ రిపోర్ట్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్పీ) దక్షిణాసియా ఎడిటర్ ఆనంద్ మంగ్నాలే ఫోన్లను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారని 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' సంస్థ కథనాల ద్వారా తెలుస్తున్నది.ఈ వివాదాన్ని కప్పిపుచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా భారత ప్రభుత్వమే యాపిల్ సంస్థపై ఒత్తిడి తీసుకువచ్చి తప్పుడు సందేశాలు ఇతర దేశాల్లోని యూజర్లకు కూడా వచ్చాయని చెప్పించిందని 'వాషింగ్టన్ పోస్ట్' పేర్కొంది. 'భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లోని ఐఫోన్ యూజర్లకు ఇలా పొరపాటున అలర్టులు వెళ్లాయి' అని యాపిల్ సంస్థ ఆనాడు చెప్పుకొచ్చింది. రాహుల్ గాంధీతో సహా పలువురు విపక్ష నేతలు, జడ్జీలు, సామాజిక కార్యకర్తల ఫోన్ల హ్యాకింగ్ ఉదంతం గతంలో పార్లమెంట్‌నూ కుదిపేసింది. ఇంత జరిగినా తాము స్పైవేర్‌ను కొనుగోలు చేయలేదు.. వినియోగించలేదు.. అని మోదీ ప్రభుత్వం ప్రకటించకపోవడం గమనార్హం. భారత రక్షణ నిఘా విభాగానికి చెందిన సిగ్నల్ ఇంటెలిజెంట్ డైరెక్టరేట్ గతంలో 'కాగ్నైసైట్' అనే సంస్థ నుంచి నిఘా పరికరాలు కొనుగోలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి.ఏది ఏమైనా దేశ పౌరులు, విపక్ష నేతలు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించటం చట్టరీత్యా, నైతికంగా కూడా క్షమించరాని నేరం. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్ర ప్రభుత్వమే పూనుకోవటం సరైన పద్ధతి కాదు.

## అత్యాచారానికి పాల్పడిన నిందితుడి అరెస్టు



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ పంపామని మిర్యాలగూడ డిఎస్పి పి. వెంకటగిరి శనివారం రాత్రి తెలిపారు. మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన ఒక మైనర్ అమ్మాయిని మాయ మాటలు చెప్పి విజయవాడకు తీసుకువెళ్లి పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై ఎస్సీ ఎస్టీ ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని తెలిపారు. గాలించి నిందితుడిని పట్టుకొని మిర్యాలగూడ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జుడిషియల్ కస్టడీ కి ఆదేశించగా నల్లగొండ సబ్ జైలుకు పంపామని తెలిపారు. ఎవరైనా మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన అత్యాచారానికి పాల్పడిన ఫోక్సు చట్టం కింద చర్యలు తీసుకోబడతాయని మిర్యాలగూడ డిఎస్పి యువతను హెచ్చరించారు. నిందితుని పేరు బొంత వెంకన్న వయస్సు 23 సంవత్సరాలు నివాసం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామానికీ చెందిన వాడని తెలిపారు.

## కొమరవెల్లి మల్లన్న జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం...!

### దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

శనివారం రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ నియోజకవర్గం కొమురవెల్లిలో శ్రీ మల్లికార్జున



స్వామి వారి కళ్యాణ మహత్సవ జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ దేవాలయ శాఖ మాత్యులు" కొండ సురేఖ" ,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రెసిడెంట్, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, మద్దూరు జెడ్పీటీసి కొండల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టరు, సిద్ధిపేట జిల్లా పోలీస్ ఆలయ అర్చకులు,ఆయా ప్రభుత్వ శాఖల వారు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



## పేరుకే మండలం... అభివృద్ధి శూన్యం..

- రాజకీయ లబ్ధి కోసమే శిలాఫలకాలు
- అసంపూర్తి కాలువ పనులను సత్వరమే పూర్తి చేస్తాం
- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు
- నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

సంక్షేమం, అభివృద్ధి తమకు రెండు కళ్ల వంటివని అభివృద్ధి విషయంలో అనుమానాలు, అందోళనలు వద్దని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు .శనివారం నాడు విజయోత్సవ ర్యాలీలో భాగంగా రామన్నపేట పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ విగ్రహం నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను నూతన భవనాలు ఏర్పాటు చేస్తామని భావించి,పలు కార్యాలయాలను కూల్చివేశారని,ప్రస్తుతం భవనాలు లేక ఏయే కార్యాలయాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.నూతన భవనాలు ఏర్పాటు చేసిన తర్వాత పాత భవనాలను కూల్చి వేయవలసి



ఉండగా,గత ఎమ్మెల్యే ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపించారు.రాజకీయ లబ్ధి కోసమే నియోజకవర్గంలో నిధులు లేకపోయినా గ్రామ గ్రామాన శిలాఫలకాలు వేశారని అన్నారు.రద్దయిన రామన్నపేట నియోజకవర్గం తిరిగి ఏర్పాటు కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ధర్మారెడ్డి పల్లి,పిల్లాయిపల్లి ఎర్రగాలువ తదితర కాలువల అసంపూర్తి పనులను సత్వరమే పూర్తి చేస్తానని తెలిపారు.ఈ మేరకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర మంత్రులతో ఇటీవల సమావేశం నిర్వహించడం జరిగిందని,గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను రద్దు చేయడం జరిగిందని తెలిపారు.త్వరలో నూతన టెండర్ను ప్రకటించి పనులు ప్రారంభిస్తామని అన్నారు.కాలువలలో నీళ్లు రావడం లేదని రైతులు ఆందోళన చెందకూడదని అని తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరుస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చడానికి కృషి చేస్తామన్నారు.ప్రస్తుతం ఆస్పత్రిలో డాక్టర్లు,సిబ్బంది కొరతతో పాటు తదితర సమస్యలను తీర్చడానికి పది రోజుల్లోగా ఆసుపత్రిని సందర్శించి సమస్యలను





తీర్చడానికి కృషి చేస్తానన్నారు.నార్కెట్పల్లి బస్ డిపోకు పూర్వపు వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నానని,ప్రస్తుతం ఆరు,ఎనిమిది బస్సులకే పరిమితమైందన్నారు.గతం వలె యధావిధిగా బస్సులను మారుమూల గ్రామాలకు నడిపించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకు అందించేలా కృషి చేస్తామన్నారు. కొత్త ఆలోచనలతో ప్రభుత్వం కొలువు దీరిందని, ఆరు గ్యారంటీల్లో బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షల పెంపు హామీని నెరవేర్చామని అన్నారు. జనవరి 6 వరకు ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలోని ప్రతి వార్డుల్లో దరఖాస్తులు ఇవ్వవచ్చన్నారు.మహాలక్ష్మీ, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకాలకు సంబంధించిన దరఖాస్తులు ఇవ్వవచ్చని దరఖాస్తు ఇవ్వలేని వారు మున్సిపల్ కార్యాలయంలో అందజేయవచ్చని అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో బంధాలు బలోపేతం అవుతున్నాయని, ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. బాలికలు యువతలో విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రేషన్ కార్డు కోసం విడిగా జనరల్ డెస్క్‌లో దరఖాస్తులు ఇవ్వవచ్చని అన్నారు.గ్రామ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీలు ఎండి రేహాన్,వనం హర్షిని చంద్రశేఖర్,మదూరి జ్యోతి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి, నాయకులు పూస బాలకిషన్,గంగుల వెంకట రాజిరెడ్డి,మందడి రవీందర్ రెడ్డి,గుత్త నర్సిరెడ్డి,జినుకల ప్రభాకర్,మల్లారెడ్డి, జెల్ల వెంకటేశం,కోట సుధాకర్,ఎండి అక్రమ్,సాల్వేరు లింగం,కొమ్ము శేఖర్,రామిని రమేష్,నోముల ప్రవీణ్,ఎర్ర శేఖర్,తహసిల్దార్ లాల్ బహదూర్,ఎంపీడీవో గాదె జలంధర్ రెడ్డి,కడమంచి స్వామి,సాల్వేరు ప్రవీణ్,నోముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదొస్తే..ఆదుకుంటున్న వైనం

-వల్లంపట్లకు చెందిన మధుకు వైద్యం
-సొంత హాస్పిటల్ లో ట్రీట్ మెంట్
-తానున్నానని నియోజకవర్గ ప్రజలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి భరోసా....

జనగామ/ మద్దూర్ / అక్షిత ప్రతినిధి:



జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామంలో రొక్కాడితే గాని డొక్కాడని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బింగి మధు గౌడ్ అనే వ్యకి కొన్ని నెలల క్రితం ఇంటి మెట్ల పై నుండి అకస్మాత్తుగా జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు..అతనికి మోకాళ్లలో నరాలు తెగిపోగా వెంటనే అతని భార్య జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని దగ్గరికి వెళ్లి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి..తన భర్తకు ఆపరేషన్ చేయించే స్తొమత లేదని గోడును తెలిపింది..సత్వరమే వైద్యం అందేలా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చర్యలు తీసుకున్నాడు..ఆపరేషన్ చేయించి మెడిసన్ అందచేశారు..ఇందులో భాగంగా చేర్యాల పర్యటన లో భాగంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని దంపతులు ఇద్దరూ కలిసి ధన్యవాదాలు తెలిపారు..ఈ సందర్భంగాపల్లా ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యం జాగ్రత్తగా ఉండా..అంటూ వారి బాగోగులు అడిగి తెలుసు కున్నారు..కాగా మనుషులందరిలో మానవత్వం ఉన్న మనుషులు వేరుగా ఉంటారని, చూసి చలించిన ఎమ్మెల్యే పల్లా దగ్గరుండి..సొంత ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న ఆయన సేవలను జనగామ నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు.

## అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు

వేములపల్లి, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వసంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యం తో ప్రజాపాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వంప్రజలవద్దకుపరిపాలనను తెచ్చిందని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీత కృపయ్య అన్నారు. శనివారం మండలంలోని రావులపెంట గ్రామ పంచాయితీకార్యాలయం లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు , అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేసే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం అభయ హస్తం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి నుండి నుంచి గృహలక్ష్మి, రైతు భరోసా,మహాలక్ష్మి ,అభయహస్తం, గృహజ్యోతి ,పథకాలకు దరఖాస్తులనుస్వీకరిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తుఫారంతో పాటు సంబంధిత ఆధారపత్రాలను జత చేసి అధికారులకు ఇవ్వాలని కోరారు. జనవరి ఆరో తేదీ వరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్ రెడ్డి, ఉపసర్పంచ్ సైదులు, మాజీ సర్పంచులు మర్రి ఎలియాస్, శీలం సైదమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరవోలు సతీష్ రెడ్డి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో పేదలందరికి సంక్షేమ ఫలాలు..

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, అక్షిత ప్రతినిధి....**



ప్రజా పాలనలో పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలాలు అందుతాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని రావులపల్లి, మానాపురం తండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు 6 గ్యారంటీల హామీల అమలు పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని, ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే మా లక్ష్యమన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంపు మరియు మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం రెండు హామీలను నెరవేర్చామని, అలాగే అధికారులంతా ఇది మా ప్రభుత్వం పేదల ప్రభుత్వమనే ఆలోచనతో పనిచేయాలని తెలిపారు.అలాగే రేషన్ కార్డు లేని వారు అభయహస్తం గ్యారంటీ దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు దరఖాస్తు పత్రాన్ని జత చేసి స్థానికంగా ఉన్న ప్రభుత్వ అధికారులకు ఇవ్వాలన్నారు. ప్రజా పాలనకి వచ్చే ప్రజలకి అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజల మనసు గెలుచుకోవాలని, తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న నీరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేలా కృషి చేస్తానని అలాగే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం అని అలాగే రాజకీయాలు పక్కన పెట్టి ప్రజా సేవకులుగా మారడానికి నాయకులకు ప్రజా పాలన ఒక మంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి కిరణ్ కుమార్, ఏపిఎం నరసయ్య,ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, ఎంఈఓ బోయిని లింగయ్య, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శులు వెంకన్న, జగదీష్, ఆయా గ్రామాల సర్పంచులు వయ్య యాదమ్మ, బానోతు లీలమ్మ, ఎంపిటిసి లకావత్ మంగ్తి,కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు బద్రునాయక్, నాయకులు కేతిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉద్యమ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, రామ్ కోటి, మాజీ జడ్పిటిసి మాన్సింగ్ నాయక్, , మద్ది కృష్ణమూర్తి, కలకొట్ల మల్లేష్, మారగాని రమేష్ పెద్దబోయిన అజయ్, కొండ రాజు,వీరన్న, రాములు, ఆరోగ్య సిబ్బందితోపాటు సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కమిషనర్ డిఎస్ చౌహన్లు వీడియో కాన్ఫరెన్స్





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డిఎస్ చౌహన్,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు, లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులును తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ ) పర్మర్ పింకేశ్ కుమార్, సుహాసిని, డిసిఎస్ఓ ఏం.రోజారాణి, డిఎం సివిల్ సప్లై టిఎన్ఎస్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత ప్రమాణాలతో ఐటీఐలు





## కాలం చెల్లిన కోర్సులకు మంగళం

## ఉపాధి కల్పించే కోర్సులకు శ్రీకారం

## టాటా టెక్నాలజీ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

## రూ. 2 వేల కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కు టాటా అంగీకారం





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచంతో పోటీపడేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ యువతకు అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ నివ్వడంద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి దేశంలోని ప్రముఖ సంస్థ టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమావేమయ్యారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి రాష్ట్ర పభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. దీనికి అనుగుణంగా సాంకేతిక కోర్సులను పూర్తిచేసిన వెంటనే ఉద్యోగం, ఉపాధి, స్వంతంగా పరిశ్రమలను ఏర్పాటుచేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన కోర్సులను ప్రవేశపెట్టాలని ఈ సమావేశంలో పాల్గొన్న టాటా సంస్థ ప్రతినిధులకు, అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. కాలం చెల్లిన కోర్సులతో యువత సమయాన్ని, విద్యను వృథా చేయకుండా ఆధునాతన కోర్సుల్లో శిక్షణకోసం చర్యలు తీసుకోవాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాలుగా సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని 50 ప్రభుత్వ ఐ.టీ.ఐ లలో రూ. 1500 నుండి రెండు వేల కోట్ల రూపాయలతో ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ అందించడానికి టాటా టెక్నాలజీస్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. రాష్ట్రంలో 4 .0 స్కిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు వాటి నిర్వహణకు కావాల్సిన మెషినరీ, పరికరాలను, సాఫ్ట్ వెర్ ను టాటా సంస్థ అందిస్తుంది. కాగా, రాష్ట్రంలో దాదాపు ఒక లక్ష మంది విద్యార్థులు శిక్షణ పొంది పలు పరిశ్రమలో ఉద్యోగాలు పొందే విధంగా తగు శిక్షణ అందించడానికి టాటా సంస్థ ముందుకు రావడం పట్ల సి.ఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. టాటా సంస్థతో తమ ప్రభుత్వం కలసి పనిచేస్తున్నదని , ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను కావాల్సిన ఎం.ఓ.యు ను కుదుర్చుకోవడానికి గాను ఉన్నతాధికారులచే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సి.ఎస్.ను కోరారు.

యువతకు ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్ తయారీ, అధునాతన సి.ఎన్.సి మెషినింగ్ టెక్నీషియన్, ఈవీ మెకానిక్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్ లాంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో తగు నైపుణ్యాన్ని ప్రభుత్వ ఐటీఐలలో అందించడానికి టాటా సంస్థ ముందుకు రాగా సి.ఎం ఇందుకు అంగీకరించారు. 4.0 పరిశ్రమ కోర్సుల నిర్వహణకు అవసరమైన యంత్రాలు, సాఫ్ట్ వెర్ అందించడంతో పాటు ప్రతీ ఐటీఐలో ఇద్దరు మాస్టర్ ట్రెయినర్లను టాటా సంస్థ అందిస్తుంది. ఈ ప్రాజెక్టును ఐదేళ్ల పాటు టాటా సంస్థ ఉచితంగా అందిస్తుంది. దీనిలో భాగంగా ఆధునిక సాంకేతిక వర్క్ షాపులు, అత్యధిక డిమాండ్ కలిగిన తయారీ రంగంలో ఉపాధికల్పించడానికి 22 నూతన స్వల్పకాలిక, 5 దీర్ఘకాలిక కోర్సులను పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ ప్రాజెక్ట్ లో టాటా సంస్థ అందిస్తుంది.

ఇప్పటికే, ఎం.ఓ.యు విధివిధానాలు ఖరారు చేయడానికి రాష్ట్ర ఉపాధికల్పన, కార్మిక శాఖ టాటా టెక్నాలజీతో సంప్రదింపులు జరుపుతోంది. దీని ఆధారంగానే రాష్ట్రంలో 50 ప్రభుత్వ ఐటీఐలను గుర్తించడం జరిగిందని అధికారులు తెలియ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కార్మిక, ఉపాధికల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, ఐ.టి , పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, సి.ఎం.ఓ అధికారులు శేషాద్రి, షానవాజ్, అజిత్ రెడ్డిలతో టాటా టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ పీ.వీ.కౌల్గుడ్, గ్లోబల్ హెడ్ వైస్ ప్రసిడెంట్ సుశీల్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు.

# కొండపర్తి గ్రామానికి త్వరలోనే రోడ్ నిర్మాణం చేపట్టేలా చర్యలు

## పంచాయతి రాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**తాడ్వాయి,అక్షిత ప్రతినిధి**



కొండపర్తి గ్రామానికిత్వరలోనే రోడ్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతి రాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారి నుంచి కొండపర్తి గ్రామానికి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపట్టేలా చూస్తానని అన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ప్రాంతంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అర్హులైన అందరికీ ఆరు పథకాలు అందిస్తామని అన్నారు. మంత్రి అయిన తర్వాత మొదటి సంతకం అంగన్వాడి టీచర్ల జీతాల పెంపుపై సంతకం చేశానని త్వరలోనే అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తామని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గాష్ ఆలం, ప్రత్యేక అధికారి అలెం అప్పయ్య , బి డబ్ల్యు ఓ అధికారి ఈ పి ప్రేమలత, కాంగ్రెస్ పార్టీ జిల్లా పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పార్టీ జా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే పల్లా మధ్య వాగ్వాదం

**చేర్యాల,డిసెంబరు 30 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట హరిత హోటల్లో మంత్రి కొండా సురేఖ మరియు జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మధ్య వాగిద్వాదం చోటుచేసుకుంది. వచ్చే జనవరి నెల మొదటి వారంలో కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఉన్నందున, సిద్దిపేట హరిత హోటల్లో శనివారం కొమురవెల్లి జాతర రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేయగా,ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులను స్టేజి పైకి పిలవడంపై,ఎమ్మెల్యే పల్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఓడిపోయిన వారిని ఎలా స్టేజ్ పైకి పిలుస్తారు అంటూ ప్రశ్నించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచే అధికారం తనకు ఉందని మంత్రి సురేఖ జవాబు ఇచ్చారు. ఎలా పిలుస్తారు అంటూ వాదించి దీంతో పల్లా సమావేశాన్ని బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు, కొమురవెల్లి మండల జడ్పిటిసి సిద్ధప్ప,జనగాం డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మద్దూర్ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రజాపాలన భేష్

## భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారుల నుండి దరఖాస్తులు సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు.



# మీసేవ కేంద్రాలలో అదనపు వసూళ్ల దందా...!

ఇష్ట రాజ్యాంగ వసూలు చేస్తున్నట్లు అధికారుల గుర్తింపు

– ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న వైనం..!

– మీసేవ కేంద్రాలకు నియమ నిబంధనలు లేనట్టేనా...?

నకిరేకల్ అక్షిత ప్రతినిధి




మీసేవ కేంద్రాలలో అదనపు వసూళ్ల దందా చేస్తున్నట్టు, ఇష్టారాజ్యాంగ వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మీసేవ కేంద్రాల ద్వారా మంజూరు చేసే సర్టిఫికెట్ లు ఏదైనా జారీ చేయడం కోసం ఉన్న రుసుముల కంటే అదనంగా ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు సమాచారం మేరకు రామన్నపేట మండల కేంద్రంలో పలు మీసేవ, జీరాక్స్ సెంటర్ లు, ఇంటర్నెట్ సర్వీస్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొన్ని వాస్తవాలు తేలినట్టు సమాచారం,




**మీసేవ కేంద్రాలకు నియమ నిబంధనలు లేనట్టేనా...**

ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న, కంప్యూటరీకరణ వ్యవస్థలో ప్రజలకి పలు రకాల ధృవీకరణ పత్రాలు మంజూరు చేసే అధికారం మీసేవ కేంద్రాలు కలిగి ఉన్నాయి. అలాంటి వ్యవస్థలో ఏ పనికి ఎంత చెల్లించాలి అని ఖచ్చితమైన నిబంధనలు ఉన్న వాటిని పాటించకుండా, మీసేవ కేంద్రాలు వ్యవహరిస్తున్నాయి. ఆధార్ కార్డు లు, వివిధ రకాల ధృవీకరణ పత్రాల జారీలో ముక్కు పిండి వసూలు చేస్తునట్లు ప్రజల నుండి విడికిడి వినిపిస్తుంది. ఇకనైనా అధికారులు స్పందించి, ఇలాంటి దందా చేసే కేంద్రాలపై నిఘా పెట్టి, ప్రజలను ఈ మోసాల భారీ నుండి కాపాడి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# లోక్ అదాలత్ తో సత్వర న్యాయం



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

జాతీయ లోక్ అదాలత్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించబడింది. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు ప్రారంభించారు. ఈ కార్యాక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందచేయటమే కాకుండా లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణములో ఉండటమే కాకుండా , సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు , ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందని, మహాభారతములో జరిగిన రాజీ వ్యవస్థ అప్పటి న్యాయ విధానము తెలియచేసారు. కార్యాక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు, భువనగిరి ఎ.సి.పి. వెంకట్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పి.పి.లు శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్వామి, పద్మజ, ప్రభుత్వ న్యాయవాదులు బి. కేశవ రెడ్డి, బాబూరావు, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జయపాల్, జి. శంకర్ పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 5523 క్రిమినల్ కేసులు, 18 సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు 30, ఎస్.బి.ఐ. 4 కేసులను పరిష్కరించి మొత్తం 5,74,000 మొత్తంగా చెల్లింపులు జరిగాయి.

# రాష్ట్రంలో పెరిగిన డిపాజిట్లు, రుణాలు

## ఎస్ఎల్బీసీ 39వ త్రైమాసిక సమీక్షా సమావేశం

హైదరాబాద్,

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023–24) ప్రథమార్ధం (ఏప్రిల్–సెప్టెంబర్)లో తెలంగాణలోని బ్యాంకుల డిపాజిట్లు రూ.52,153 కోట్లు వృద్ధి చెందితే, రుణాలు రూ.99,283 కోట్లు పెరిగాయి. శుక్రవారం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) ఈ జూలై–సెప్టెంబర్‌కుగాను 39వ త్రైమాసిక సమీక్షా సమావేశాన్ని ఇక్కడ నిర్వహించింది. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ ఏప్రిల్–సెప్టెంబర్‌లో బ్యాంకుల పనితీరును వివరించారు.సీడీ రేషియో 124.22 శాతంగా ఉందని, స్వల్పకాలిక ఉత్పాదక రుణాలు 79.48 శాతం ఎగిసి రూ.35,023 కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయ రంగానికి పెట్టుబడి సాయంగా రూ.26,730 కోట్ల రుణాలు ఇచ్చామని, విద్యా రుణాలు రూ.396 కోట్లు, గృహ రుణాలు రూ.1,832 కోట్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు రూ.67,723 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం కింద రూ.4,485 కోట్ల రుణాలు బ్యాంకులిచ్చాయని తెలిపారు.కాగా, రాష్ట్రంలోని బ్యాంకుల్లో 113.72 లక్షల పీఎంజేడీవై ఖాతాలున్నాయని, ఈ ఖాతాదారులకు 84.75 లక్షల రూపే కార్డులను జారీ చేశామన్నారు. ఇక 17.57 లక్షల కస్టమర్లు అటల్ పెన్షన్ యోజన స్కీమును తీసుకున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి టీకే శ్రీదేవి, ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్ కే నిఖిల, నాబార్డు సీజీఎం సీహెచ్ సుశీల, ఎస్ఎల్బీసీ తెలంగాణ కన్వీనర్, ఎస్బీఐ జీఎం దేబాశిష్ మిత్రా పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ బరిలో పొట్ల నాగేశ్వరరావు.....?







–పోట్ల నాగేశ్వరరావుకే కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ సీటు ఇవ్వాలని అభిమానుల డిమాండ్

–ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుపరిచితుడుగా పేరు పొందిన పోట్ల

–కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా గుర్తింపు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా గుర్తింపు పొందిన పోట్ల నాగేశ్వరరావుకు ఖమ్మం పార్లమెంటు సీటు కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి.పోట్ల కొత్తగూడెం అసెంబ్లీ టిక్కెట్ ఆశించారు.పొత్తులలో సిపిఐ పార్టీ కూనంనేని కి కేటాయించారు.దీంతో పోట్లా టిక్కెట్ త్యాగం చేసి సిపిఐ అభ్యర్థి గెలుపుకి శక్తి వంచన లేకుండా పని చేసి గెలిపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీలోనే ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపులో బీఆర్ యస్ ప్రభుత్వం పై వ్యతిరేఖంగా పోరాడారు.ప్రతి ధర్నాలో పాల్గొన్నారు.పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్నత విద్యావంతుడిగా స్నేహశీలిగా నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందిన కొద్దిమంది నేతలలో ఆయన ప్రథమ స్థానంలోలి ఉండటంవల్ల పార్టీ అధిష్ఠానం కూడా పోట్లకే ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని కేటాయించడానికి సుముఖంగా ఉన్నట్లువిశ్వసనీయ సమాచారం.ఉమ్మడి ఖమ్మం జిల్లా భౌతిక స్వరూపం తోపాటు జిల్లాలో ఉన్న వనరులతో సంపదను ఎలా సృష్టించాలో తద్వారా సమాజ పురోగతి ఎలా సాధించాలో పూర్తి అవగాహన పట్టు కలిగిన ఏకైక వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఎంతో గుర్తింపు పొందారు.40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం నుంచి జిల్లా రాష్ట్ర రాజకీయలలో వివిధ పదవి బాధ్యతలు చేపట్టి స్వీకరించిన పదివికి వన్నెతెచ్చిన మచ్చలేని రాజకీయా నాయకుడుగా జిల్లాలో కీర్తి గడించారు పొట్ల.న్యాయశాస్త్రంలో పట్ట భద్రుడు విద్యావేత్త జిల్లాలో ఏ ఊరు వెళ్లినా అందరికీ సుపరిచితుడై పేరు పెట్టి పిలవగలిగే సమాజ సేవకుడిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు సుపరిచితులైన ఏకైక వ్యక్తి పోట్ల గుర్తింపు పొందారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని కాదనితనకు రాజకీయ గుర్తింపు తెచ్చిన టిడిపిని వదులుకొని కాంగ్రెస్ పార్టీ లోకి చేరి గత కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేస్తూ కష్టకాలంలో పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ నిత్యం పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతో అండగా ఉన్న పోట్ల నాగేశ్వరరావుకి ఖమ్మం ఎంపీ సీటు కేటాయిస్తే విజయం నల్లేరు మీద నడికే అవుతుందని రాజకీయ పరిశీలికలు భావిస్తున్నారు. కాగా రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి రెండు పర్యాలు తాను పోటీ చేద్దాం అనుకొన్న ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో 2018 సంవత్సరంలో పొత్తులో భాగంగా టిడిపి పార్టీకి కేటాయించగా 2023 లో జరిగిన సాధారణ ఎన్నికలలో పొత్తులో భాగంగా కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాన్ని సిపిఐ పార్టీకి త్యాగం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో తన వంతుపాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద శభాష్ అనిపించుకున్నారు.కొద్ది రోజులలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం సీటును పొట్ల నాగేశ్వరరావుకే కేటాయిస్తారని జిల్లా కార్యకర్తలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

# జనగామ జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్

## సివిల్ కేసులు 85, క్రిమినల్ కేసులో 3640 మొత్తం కేసులు 3904 పరిష్కారం...!!

## జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రవీంద్ర శర్మ....!!!







జనగామ, అక్షిత ప్రతినిధి:

జిల్లా న్యాయ అధికారి సంస్థ జనగాం జిల్లా కోర్ట్ శనివారం రోజు 30 –12– 23న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగాం( కోర్టు) నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ , ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మొదటిగా బ్యాంకు మేటర్ నో పరిష్కరించారు ఈరోజు నాలుగు లోక్ అదాలత్ బెంచ్ లను నిర్వహించడం జరిగింది. 1)మొదటి బ్రాంచ్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి డి రవీంద్ర శర్మ గారు మరియు మెంబర్గా కె. చంద్రశేఖర్ అడ్వకేట్ గారు2) రెండవ బెంచ్ సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ బెంచ్ మెంబర్ శ్రీమతి ఎం సంధ్యారాణి గారు 3) మూడవ బెంచ్ శ్రీమతి సుచరిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి , మెంబర్గా శ్రీమతి బి. స్వప్న అడ్వకేట్ గారు నాలుగవ బెంచ్ శ్రీ డి వెంకట్రాం నరసయ్య గారు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ గారు ఈ లోకదాలత్ నిర్వహించడం జరిగినది శనివారం రోజు చాలా కేసులను పరిష్కరించారు అందులో ముఖ్యంగా సివిల్, క్రిమినల్ ,మోటార్ యాక్సిడెంట్, ఎలక్ట్రికల్ కేసెస్, పీఎస్ఎన్ఎల్, ట్రాఫిక్, ఫ్యామిలీ మీటర్స్, లిటిగేషన్ కేసెస్ పరిష్కరించడం జరిగినది .మొత్తం సివిల్ కేసులో 85 ,క్రిమినల్ కేసులో 3640 కేసులు, ప్రీ లిటిగేషన్ కేసెస్ 179 కేసులు ,మొత్తము 3904 కేసు లు పరిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ , జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ కేసులు పరిష్కరించుకున్న కక్ష దారు లం దరికీ, పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు...

# ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు లేని ప్రైవేటు యూనివర్సిటీలా?

రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధ హక్కు ప్రైవేటు యూనివర్సిటీల మార్గదర్శకాలపై విచారణ

మన ఊరు–మన బడి నిధుల వినియోగంపై విచారణకు ఆదేశం

సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలుచేయకుండా ప్రైవేటు యూనివర్సిటీలు ఇష్టారాజ్యంగా నడిపించుకోవడం సరైంది కాదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల మార్గదర్శకాలపై సమగ్రంగా విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీలలోనూ రిజర్వేషన్లు అమలుచేయడానికి అవసరమైతే అసెంబ్లీలో చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు, మార్గదర్శకాలు, ప్రభుత్వం నుంచి పొందుతున్న సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్య, వసూలు చేసిన ఫీజులు, ఫీజు రీయంబర్సుమెంటు, టీచింగ్ సిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది వంటి వాటి అన్నింటిపైనా నివేదిను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మౌళికవసతులు, అర్హతలున్న సిబ్బంది లేకుండా ప్రమాణాలతో కూడిన విద్యను ప్రైవేటు యూనివర్సిటీలు ఎలా విద్యను అందిస్తున్నాయో నివేదికను ఇవ్వాలన్నారు. ఇండ్ల ప్లాట్లకు రిజిస్ట్రేషను అయిన భూములను, ధరణిలో చూపించినా ప్రైవేటు యూనివర్సిటీకి అనుమతిని ఇచ్చారని, అలాంటివాటిలో ఎలాంటి విద్యను అందిస్తున్నాయనే నివేదికను ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇండ్ల స్థలాల కింద రిజిస్ట్రరు అయిన, వివాదంలో ఉన్న భూముల్లో యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడం వల్ల ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటిపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. యూనివర్సిటీకి అనుమతులు రాకుండానే అడ్మిషన్లు నిర్వహించిన ఒక కాలేజీ వ్యవహారం వల్ల గత విద్యాసంవత్సరంలో చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సర్వ శిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) నిధులతో మన ఊరు–మన బడి కింద ఖర్చు చేసిన నిధులకు సంబధించి సమగ్రంగా విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మన ఊరు–మన బడి కార్యక్రమం కింద ఇప్పటిదాకా జరిగిన నిధుల వినియోగంపైనా సమగ్రంగా విచారణ జరిపి, నివేదికను ఇవ్వాలని ఆదేశించారు.



# ఖమ్మం లో భూమి అక్రమ క్రమబద్ధికరణ కబ్జాల పై కలెక్టర్ చర్యలు



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం బ్కెపాస్ రోడ్డు రామాలయం వద్ద షెడ్ స్ట్రక్చర్‌లో రెండు గదులు హాల్ నిర్మాణం తమకు సంబంధం లేని ఆస్థిని వేరోక ఆస్థికి సంబంధించిన ఆధారాలతో విచారణ అధికారిని తప్పుదోవ పట్టించి ప్రభుత్వ ఉత్తర్వునెం.59 క్రింద అక్రమంగా 415 గజాల విలువైన ప్రభుత్వ భూమని ప్రభుత్వ ధర చెల్లించి రిజిస్ట్రేషన్ ద్వారా క్రమబద్ధీకరణ చేయించుకున్న ఖమ్మం నగర కార్పోరేటర్ పగడాల శ్రీవిద్య భర్త పగడాల నాగరాజు రిజిస్ట్రేషన్‌ను రద్దుపరచి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి విలువైన ప్రభుత్వ భూమని స్వాధీనం చేసుకొన రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఒక ప్రకటనలతో తెలిపారు.

# అంతా మా ఇష్టం..!కాంగ్రెస్ ప్రభుత్వం...!!

## సమావేశాన్ని బహిష్కరించి వచ్చిన పల్లా...

జనగామ, అక్షిత ప్రతినిధి:

అంతా మా ఇష్టం.. –నిబంధనలకు విరుద్ధంగా మల్లన్న జాతర సమీక్షా సమావేశం –సమావేశంలో అనాధికరంగా నేతల ఎంట్రీ –ప్రశ్నించిన జనగామ ఎమ్మెల్యే పల్లా –మేం ఇలానే చేస్తాం..ఇష్టం ఉంటే ఉండండి..లేకపోతే వెళ్లిపొమ్మని బదులు –దేవాదాయ శాఖ మంత్రి తీరు పై సమావేశంను బహిష్కరించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
www.aakshitha.com




## 'హనుమాన్' ప్లానింగ్ ఇలా ఉంటే ఎవరు మాత్రమే ఏం చేస్తారు..?

ఇండస్ట్రీలో కూడా ప్రశాంత్ వర్మ పేరు ఎక్కువగా వినిపిస్తుందిప్పుడు. ఎందుకంటే పెద్ద పెద్ద దర్శక నిర్మాతలు తన దగ్గరికి వచ్చి మాట్లాడుతున్నా కూడా హనుమాన్ వాయిదా వేయడానికి ఆయన అసలు ఒప్పుకోవడం లేదు. దానికోసం తన దగ్గరికి ఎవరు వచ్చినా కూడా ససేమిరా అంటున్నాడు ప్రశాంత్ వర్మ. తన ప్రాజెక్టు మీద ఎంత నమ్మకం ఉందో.. సంక్రాంతి రిలీజ్ డేట్ మీద కూడా అంతే నమ్మకంగా ఉన్నాడు ఈయన. అందుకే అందరి కంటే ముందు తన సినిమా విడుదల తేదీని ప్రకటించాడు ప్రశాంత్ వర్మ. అనుకున్నట్టుగానే జనవరి 12న హనుమాన్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాడు.



## అభిమానులే నా హృదయ స్పందన అంటున్న లేడీ సూపర్‌స్టార్

దేశీయ సినిమాలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికల్లో నయనతార ఒకరు. దక్షిణాది అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణిస్తారు. వాణిజ్య చిత్రాల కథానాయికగానే కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు అనంతర కాలంలో పంథా మార్చుకుంది. మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది. ఈ భామ సినీరంగంలో ఇరవై ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులకు సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపింది. 'అభిమానులే నా హృదయ స్పందన. నన్ను నడిపించిన శక్తి మీరే. కెరీర్‌లో అపజయాలు ఎదురైన ప్రతీసారి చేయూతనందించి నాలో నైతిక ట్కస్థైర్యాన్ని నింపారు. మీవల్లే ఈ ఇరవైఏండ్ల ప్రయాణం సాధ్యమైంది. మీ అందరి ఆనందాన్ని ఈ రోజు నేను సెలబ్రేట్ చేసుకుంటున్నా. మీ ప్రేమ, ఆదరణ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా' అని నయనతార ట్విట్టర్ పోస్ట్‌లో పేర్కొంది. దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నయనతార..'జవాన్' చిత్రం ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి అక్కడ కూడా భారీ విజయాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం నయనతార తమిళంలో అన్నపూరాణి, టెస్ట్, మన్నన్‌గట్టి సిన్స్ 1960 చిత్రాల్లో నటిస్తున్నది.



## ఆషికీ-3లో అవకాశం

స్టార్ డమ్ రావడానికి ఒక్క విజయం చాలు. అలాంటి విజయం 'యానిమల్'తో అందుకుంది త్రిప్తి దిమ్రి. అంతకు ముందు కొన్ని సినిమాల్లో మెరిసినా రాని గుర్తింపు 'యానిమల్'తో దక్కింది. ఇప్పుడు ఆమెకు వరుస అవకాశాలు లభిస్తున్నాయి.బాలీవుడ్ హిట్ ఫ్రాంఛైజీ 'ఆషికీ– 3'లో ఈ భామ కథానాయికగా ఎంపికైనట్లు తెలుస్తున్నది. ఇందులో కార్తిక్ ఆర్యన్ హీరో. దీంతో పాటు ఇంకొన్ని బాలీవుడ్ సినిమాలని అంగీకరించడానికి సిద్ధంగా ఉంది.

## బాలీవుడ్‌లో త్రిష రీఎంట్రీ

నలభయ్యవ పడిలో కూడా వన్నెతరగని అందంతో అలరారుతున్నది తమిళ సోయగం త్రిష. 'పొన్నియన్ సెల్వన్' 'లియో' చిత్రాలతో తిరుగులేని విజయాలను సొంతం చేసుకొని ఫామ్‌లోకి వచ్చిందీ అమ్మడు. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో రీఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిసింది. పదమూడేండ్ల విరామం తర్వాత ఆమె హిందీ చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే..సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా విష్ణువర్ధన్ దర్శకత్వంలో 'ది బుల్' పేరుతో ఓ చిత్రం తెరకెక్కుతున్నది. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో త్రిషను కథానాయికగా ఖరారు చేశారు. 2010లో అక్షయ్‌కుమార్ 'కట్టామీటా' చిత్రం ద్వారా త్రిష బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. ఆ తర్వాత అవకాశాలు వచ్చినా..దక్షిణాదిన బిజీగా ఉండటంతో తిరస్కరించింది. ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ భామ బాలీవుడ్‌లో సైతం సత్తా చాటాలనే ఆలోచనతో ఉందని చెబుతున్నారు. ఈ చిత్రాన్ని కరణ్‌జోహార్ నిర్మిస్తున్నారు.





చిలుక పచ్చరంగు డ్రెస్‌లో అలరిస్తున్న హెలి దారువాలా..

# గడువులో పెండింగ్ ఈ - చలాన్లు చెల్లించి డబ్బు అదా చేసుకోండి

## వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా






**వరంగల్, అక్షిత బ్యూరో:**

వాహనదారులు గడువులో పెండిరగ్ ఈ - చలాన్లు చెల్లించి డబ్బు అదా చేసుకోవాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. ఈ - చలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించడంతో, ఈ రాయితీ ప్రజల్లో అవగాహన తీసుకరావడం కోసం వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపోందించిన సోషల్ మీడియా ప్రచారాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తులు డిస్ట్రిక్ట్ న్యాయ సేవ విభాగం చైర్‌పర్సన్స్ యం. కృష్ణమూర్తి, రాధాదేవి, హనుమకొండ, వరంగల్ జిల్లా సినియర్ సివిల్ న్యాయమూర్తి, డి.ఎల్.ఎస్.ఎ కార్యదర్శులు జె.ఉపెందర్ రావు, యం. సాయికుమార్‌తో కల్సి జిల్లా కోర్టు ఆవరణలో అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ%--%చలాన్లు పెండింగ్‌లో వున్న వాహనదారులు ప్రభుత్వం ప్రకటించిన ఈ రాయితీని వినియోగించుకోని పెద్ద మొత్తంలో డబ్బు అదా చేసుకోవాలని, ద్విచక్రవాహనం, ఆటోవాహనాలకు 80శాతం రాయితీ ఇస్తుండగా, కార్లు, భారీ వాహనలపై 60శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం రాయితీ ఇవ్వనున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ రాయితీలను వచ్చే నెల జనవరి పదవ తేదిలోపు పెండింగ్ ఈ%--%చలాన్లను మీ సేవ కేంద్రం ద్వారాగాని, పేటియం, టి.ఎస్.ఆన్‌లైన ద్వారా చెల్లింపులు చేయవచ్చని, వాహనదారుల సౌకర్యార్థం హనుకొండ అదాలత్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, సిసిఆర్‌బి ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత, సీతారెడ్డి, వెంకన్న, సుబేదారి ఇన్స్‌స్పెక్టర్ షూకుర్ పాల్గోన్నారు.

# దుండిగల్ తండా టూ లో ప్రజా పాలన లో కౌన్సిలర్... 27 వార్డు.శంకర్ చౌహాన్ నాయక్..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి దుందిగల్ తండా టు లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం.నిర్వహించారు ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన ధరఖస్తులను స్వీకరించారు.27.వార్డు కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో.మెప్మా రిసోర్స్ పర్సన్స్ లు మెగావత్ శాంత.బాయ్ పురపాలక సిబ్బంది, అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు...

## శంకర్ నగర్ లో ప్రజాపాలన అభ్యర్తనలు స్వీకరించే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ వినతి.

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి చందానగర్ డివిజన్ పరిధిలో గల వివిధ బస్తీల ప్రజల సౌకర్యార్థం చందానగర్ మాజి కెన్నీలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్ నగర్ కాలనిలోని కమ్యూనిటీ హాల్ కాంగ్రెస్ పార్టీ ఆరు




గ్యారెంటీల అభయహస్తం అబ్యర్ధనల స్వీకరణ. సెంటర్ ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సెంటర్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్వతి, చందర్ రావు, గౌస్, శాంత పాల్గొన్నారు.

# వెట్టిచాకిరీ నుండి బాల్యాన్ని రక్షించుకుందాం... అదనపు డీసీపీ రాగ్యానాయక్






**వరంగల్, అక్షిత బ్యూరో:**

అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పని చేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డిసిపి రాగ్యానాయక్ అధికారులకు పిలుపునిచ్చారు. వచ్చే జనవరి మొదటి తారీఖు నుండి ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ పదవ విడతలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ర%ఝ% ఆదేశాల మేరకు హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాలకు చెందిన చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రొటక్షన్, చైల్డ్ లైన్ , రెవన్యూ, విద్యా, వైద్యా, లేబర్, పరిశ్రమలు మరియు ఏన్.జి.ఓ విభాగాలకు అధికారులతో పాటు ఇంచార్జ్ పోలీస్ అధికారులతో పరిపాలన అదనపు డిసిపి శనివారం పోలీస్ కమినషనరేట్ ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి మాట్లాడుతూ తప్పిపోయిన, వదిలేయబడిన, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఎక్కడ్కెన బాలకార్మికులను గుర్తిస్తే వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ నంబర్ 100 కు సమాచారాన్ని అందించే విధంగా ప్రజల్లో అవగాహన పెంచాలని, ఇకపై రానున్న రోజుల్లో బాలకార్మికుల నిర్మూలకై ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహించబడేందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు డిసిపి అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రతినెల ఒకోక్క రంగాన్ని ఎంచుకోని ఆయా రంగాల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించి వారిని వెట్టిచాకిరి నుండి విముక్తి కలిగించాలని, ముఖ్యంగా చిన్నారులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చట్యరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అదనపు డిసిపి ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో 2015 నుండి 2023 వరకు చెపట్టిన ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ లో 3,273 మంది పిల్లలను రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు 177 జె.జె యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయగా, మరొ 15 మంది తప్పిపోయిన చిన్నారులను గుర్తించడం జరిగిందని అదనపు డిసిపి తెలియజేసారు. అనంతరం అధికారులందరు చిన్నారులను వెట్టిచాకిరీ నుండి విముక్తి పై అవగాహన కల్పిస్తూ రూపోందించిన గోడ ప్రతులను అవిష్కరించారు. సమావేశంలో ఏహెచ్‌ఐయూ ఇన్ స్పెక్టర్ వెంకట్రాం, వరంగల్ జిల్లా వైద్యాధికారి డా. వెంకట్రామణ, మూడు జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ అనిల్ చందర్, వసుధ, ఉప్పలయ్య, హనుమకొండ ఉప వైద్యాధికారి డా. మదన్ మోహన్ ఏహెచ్‌ఐయూ ఎస్.ఐలు ఫసీయుద్దీన్, మల్లేష్, ఏ.ఎస్.ఐ భాగ్యలక్ష్మీ, హెడ్‌కానిస్టేబుల్ సమీయుద్దీన్, కానిస్టేబుల్ శ్రీనివాస్‌తో పాటు చైల్డ్ లైన్, డబ్యూసిడి, విధ్యా, ఆరోగ్య, పోలీస్ చెందిన అధికారులు సిబ్బంది పాల్గోన్నారు పాల్గొన్నారు.

# రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగ ను అరెస్టు చేసిన మదికొండ పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడతున్న దొంగను సిసిఎస్ మడికొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చెసారు. నిందితుడి పోలీసులు సుమారు 12లక్షల 20వేల విలువ గల 183 గ్రాముల బంగారు అభరణాలు, 7గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు సంబంధించి సిసిఎస్ ఏసిపి మల్లయ్య వివరాలను వెల్లడిస్తూ మేడ్చల్ జిల్లా, గద్వాల్ ప్రాంతానికి చెందిన ఫిరోజ్, తండ్రి పేరు ఫరూక్, వయస్సు 19, చిన్న వయస్సునుండి చేడు స్నేహాలకుతో పాటు చేడు వ్యసనాలకు అలవాటు పడి తన జల్సాలకు చిల్లర దొంగతనాలు చేయడం ప్రారంభించారు. 2018 సంవత్సంలో నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలో తాళం వేసివున్న ఇంటిలో చోరీకి పాల్పడటంతో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జువైనల్ హెూంకు తరలించాడు. నిండితుడు తిరిగి 2022 సంవత్సరంలో జువైనల్ హెూం నుండి తిరిగి వచ్చిన అతని ఎలాంటి మార్పురాకపోవడంతో తిరిగి తన జల్సాలకు అవసరమైన డబ్బు కోసం విజయవాడ, ఆల్వాల్, కీసర, సిరిసిల్ల, కామారెడ్డి పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడటంతో పోలీసులు నిందితుడిని పలుమార్లు అరెస్టు చర్లపల్లి జైలుకు తరలించారు. నిందితుడు జైలు నుండి విడుదల్కె మరో చోరీలు చేసేందుకు నిందితుడు మరో నేరస్తుడు( ప్రస్తుతం పరారీలో వున్నాడు) అనిల్‌తో కల్సి ఈ నెల 21వ తేది వరంగల్ కు వచ్చిన నిందితుడు మామూనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసి వున్న ద్విచక్రవాహనాన్ని చోరీ చేసిన అదే వాహనంపై నిందితులు ఇద్దరు ఈ నెల 22వ తేదిన మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని భట్టుపల్లి గ్రామంలో తాళం వేసి వున్న ఇంటిలో 18.6 గ్రాముల బంగారు, 6గ్రాముల వెండి అభరణాలు చోరీ చేశారు. క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్,ఐ.పి.ఎస్ అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిసిఎస్ పోలీసులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని పోలీసులు నిందితుడుని గుర్తించారు. మడికొండ చౌరస్తాలో పోలీసుల నిర్వహిస్తున్న వాహన తనీఖీల్లో నిందితుడు వద్ద బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు అనుమానంతో నిందితుడుని అదుపులో విచారించగా పాల్పడిన నేరాన్ని నిందితుడు అంగీకరించాడు.దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఎసిపి మల్లయ్య, సిసిఎస్, మడికొండ,ఫింగర్ ప్రింట్ ఇన్స్‌స్పెక్టర్లు శంకర్ నాయక్, వేణు, దేవేందర్, ఏఏఓ సల్మాన్ పాషా, సిసిఎస్,మడికొండ ఎస్.ఐలు రాజేందర్,రాజబాబు, ఏ.ఎస్,ఐ అశాభి, హెడ్‌కానిస్టేబుళ్ళు రవికుమార్, వేణుగోపాల్, జంపయ్య, ఓదయ్య,కానిస్టేబుళ్ళు వంశీ, సూర్యప్రకాశ్, ఐటీ కోర్ కానిస్టేబుళ్ళు నగేష్, ప్రవీణ్‌తో పాటు మడికొండ పోలీస్ సిబ్బం దిని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందించారు.

# రక్త దానం ప్రాణ దానంతో సమానం ఆర్ఎంఓ రాంప్రసాద్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సేవా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఐత ఉషా భాస్కర్ ఎంజియం రక్తనిది కేంద్రంలో స్వచ్ఛంగా 53 వసారి రక్తదానం చేసినట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రులకు సరైన సమయంలో రక్తం అందక చనిపోతున్న వారి కోసం మానవత దృక్పథంతో సామాజిక భాధ్యతగా రక్తదానం చేసినట్లు తెలిపారు ఈసందర్భంగా ఎంజియం ఆర్ఎంవో 2 డాక్టర్ రాంప్రసాద్ ప్రశంసా పత్రం ఇచ్చి అబినందించినట్లు తెలిపారు.రక్త దానం ఆపదలో ఉన్న వారికి ప్రాణ దానం అని అన్నారు. రక్త దానం చేసి పలువురికి చైతన్యం కలిగిస్తున్న భాస్కర్ ను సంస్థ సభ్యులు అభినందించారు.

## దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న - మాజీ సర్పంచ్ స్రవంతి కిశోర్ రెడ్డి

**అక్షిత న్యూస్ : మట్టంపల్లి**

మఠంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీలు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మట్టంపల్లి మాజీ సర్పంచ్ స్రవంతి కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నిరుపేదలందరూ ఈ యొక్క ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మట్టంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి, కాంగ్రెస్ నాయకులు ఏసుమల్ల రాములు, తుపాకుల గురవయ్య,ఎమ్మార్వో ఎంపీడీవో, ఏపీవో ,ఎంపిఓ విద్యుత్ శాఖ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో 76 నిరుపేద కుటుంబాలకు చేయూత

## సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తమ సఖి కుటుంబంలో సభ్యురాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బూడిదగడ్డ కు చెందిన జుట్టు ఉషారాణి సతీష్ కుమార్ దంపతులకు 50 కేజీల రైస్ బస్తాలు అందించారు.ఈ సందర్భంగా ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ మా సఖి కుటుంబంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని సేవా




దృక్పథంతో ఏర్పడిన మాసఖి మా కుటుంబ సభ్యులను ఆదుకోవడంలో ముందు వుంటామని ఇప్పడికే 76 నిరుపేద కుటుంబాలకు రైసు నిత్యవసర వస్తువులతో పాటు ఆరోగ్యపరంగా విద్యాపరంగా వైద్య పరంగా సహాయం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సఖి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా పద్మావతి సఖి నేషనల్ కో కన్వీనర్ కొలిపాక నాగమణి సఖి జాతీయ మహిళా మండలి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగాదేవి సఖి జాతీయ మహిళా మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందిరపు యశోద కళ్యాణి తదితర మహిళాలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 31 డిసెంబర్ 2023 | పేజీలు : 8



ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




వార్త 8లో

# అసౌకర్యం కల్గించొద్దు

## అన్ని వసతులు కల్పించాలి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



తిప్పర్తి, అక్షిత న్యూస్ :

ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ నమోదు సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు. శనివారం తిప్పర్తి మండలం గడ్డి కొండారం, వెంకటాద్రి పాలెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమును ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి దరఖాస్తులు ఏ విధంగా పూరించి ఇస్తున్నారు,...మిగతా 2లో



## మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు

వార్త 8లో



## ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలంతా దరఖాస్తు చేయాలి

వార్త 8లో



## కేపిహెచ్‌బి కాలనీలో మహా పడిపూజ

వార్త 2లో

## పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్




వార్త 2లో



## సత్తా చాటాలి మొదటి స్థానంలో నిలువాలి...

వార్త 7లో

## పల్లె దావాఖానను సందర్శించిన సెంట్రల్ టీం



వార్త 5లో

# అసౌకర్యం కల్గించొద్దు





(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తులు రిజిస్టర్ లలో ఏ విధంగా నమోదు చేస్తున్నారు పరిశీలించి సూచనలు చేశారు.ప్రతి దరఖాస్తుకు తప్పని సరిగా రసీదు అంద చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం 5 గ్యారంటీ కార్యక్రమం ద్వారా లబ్ది పొందటానికి దరఖాస్తులో అన్ని వివరాలు సరిగ్గా నింపాలని అన్నారు. అభయ హస్తం గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి పథకం,రైతు భరోసా పథకం,ఇందిరమ్మ ఇండ్ల పథకం,గృహ జ్యోతి పథకం,చేయూత పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల 2500 ఆర్థిక సహాయం, రూ.లకు 500 లకు గ్యాస్ సిలిండర్ కు దరఖాస్తు చేసుకోవడానికి గ్యాస్ కనెక్షన్ నంబర్ ,సరఫరా చేస్తున్న కంపెనీ పేరు, సంవత్సరానికి వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ ల సంఖ్య రాసి ఎదురుగా టిక్ చేయాలని సూచించారు.రైతు భరోసా పథకం కింద రైతులకు ప్రతి ఏటా ఎకరానికి రూపాయలు 15000 ఆర్థిక సాయం కు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్, సాగు చేస్తున్న భూమి వివరాలు, సర్వేనెంబర్ విస్తీర్ణం వ్యవసాయ కూలీలకు ఏటా 12000 రూ.లు, అందించేందుకు ఉపాధి హామీ కార్డు నెంబర్ వివరాలు దరఖాస్తులు పూరించాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, అమరవీరులు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం కోసం అమరవీరుల పేరు, అమరులైన సంవత్సరం, ఎఫ్ఐఆర్ నెంబర్, డెత్ సర్టిఫికెట్ వివరాలు నమోదు చేయాలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారైతే సంబంధిత ఎఫ్. ఐ.అర్ నెంబర్,జైలుకు వెళ్లినచో జైలు పేరు,స్థలం,శిక్ష సంబంధిత వివరాలు నమోదు చేయాలని అన్నారు.గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతినెలా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు కోసం నెలసరి విద్యుత్ వినియోగం యూనిట్ ల సంఖ్య, గృహ వినియోగ



విద్యుత్ మీటర్ కనెక్షన్ సంఖ్య వివరాలు నమోదు చేయాలని తెలిపారు. చేయూత పథకం కింద నెలకు 4 వేల రూ.లు పించన్ కు వృద్యాప, గీత కార్మికులు, డయాలసిస్ బాధితులు బీడీ కార్మికుల జీవన భృతి, ఒంటరి మహిళ జీవన భృతి,వితంతు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, ఫైలేరియా బాధితులు,బీడీ టేకే దారు జీవనభృతి కోసం ఆయా బాక్సులలో ఎదురుగా టేక్ చేయాలని, దివ్యాంగులు 6 వేల రూ.లు పింఛన్ పొందేందుకు దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ నెంబర్ నమోదు చేయాలని,ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వారైతే దరఖాస్తు చేయనవసరం లేదని తెలిపారు.దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు వారికి సహకారాన్ని అందించాలని సూచించారు.దరఖాస్తు కేంద్రాల వద్ద దివ్యాంగులువృద్ధులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని,షామియానా,త్రాగు నీరు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.. ప్రజలకు దరఖాస్తులు అందు బాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్.డి. ఓ రవి,పంచాయతీ తదితరులు పాల్గొన్నారు.

# లెవీ లక్ష్యాన్ని అధిగమించాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగిపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 2022-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు,సి.ఎం.అర్ డెలివరీ చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. బాయిల్డ్ బియ్యం టార్గెట్ వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారుఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మిల్లర్ లు, సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు, మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా




సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు, లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులు ను తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల శాఖ డి .ఎం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# పల్లె దావాఖానను సందర్శించిన సెంట్రల్ టీం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్ద మునగాల పల్లె దవాఖనా ని సెంట్రల్ టీమ్ సందర్శించారు.ఈ సందర్భంగా వచ్చిన అధికారులు దవాఖాన ను పరిశీలించి ఎలాంటీ సదుపాయాలు వున్నాయని ఆరా తీశారు.ఈ సంధర్బంగా అధికారులు మాట్లడుతూ దవాఖాన లో వసతులు బావున్నాయి డాక్టర్స్ ఆశా వర్కర్లు పనితీరు భేష్ అని సర్పంచ్ పరికపల్లి శ్రీను ని అభినందిస్తూ దవాఖాన కోసం 3 లక్షలు రూపాయల విలువ చేసే స్థలాన్ని ఇచ్చి తన సేవగుణం చాటుకున్నారని యువ సర్పంచ్ వుండటం వల్ల ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తూ మిలో ఒకరిగా వుంటు గ్రామ అభివృద్ధిని చేస్తున్నారని అభినందిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లడుతూ ప్రజలకి వైద్యం అందు బాటులో వుండాలననే ఉద్దేశంతో దవాఖాన నిర్మించామని ప్రలందరికి మెరుగైన వైద్యం అందించాలని ఒక డాక్టర్ ఇద్దరు నర్సులను దవాఖాన కు అందించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరికపల్లి శ్రీను డాక్టర్ రమేష్ డాక్టర్ తేజస్విని ఏ ఎన్ మ్ లు ప్రభ మణి వరలక్ష్మి ఆశ వర్కర్లు నాగమణి అలివేలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కేపిహెచ్‌బి కాలనీలో మహా పడిపూజ

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 3 శివాలయం దేవాలయం ప్రాంగణంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహెూత్సవ కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుబ్బారావు, గుమ్మడి శ్రీనివాస్, రాధాకృష్ణ, నర్సింహ రావు,ఎర్రబెల్లి సతీష్ , యుగేందర్, మధు ,హర్ష, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్అదాలత్

## ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కోర్టులలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల ముగింపుకే లోక్ అదాలత్నిర్వహిస్తున్నట్టు మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మిర్యాలగూడ కోర్టుల సముదాయంలో లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ సాధారణంగా కోర్టులో దాఖలైన కేసులు పారదర్శకంగా తీర్పులు ఇచ్చేందుకు సరైన సాక్ష్యాధారాలు సేకరణ, పత్రాల సమర్పణలో జాప్యం వల్ల ఫిర్యాదు చేసిన కక్షి దారులు, నిందితులు తీర్పు కొన్ని ఏళ్ల పాటు వేచి చూడాల్సి ఉంటుందని, న్యాయ అధికార సేవా చట్టం తీసుకు రావడం జరిగిందనీ, అప్పటినుండి లోక్ అదాలత్ లు నిర్వహిస్తూ కోర్టుల్లో పెండెన్సీ తగ్గించడమే కాక కేసుల్లో ఉన్న వారు ఆర్థికంగా, మానసికంగా ఊరట పొందుతున్నారని ఆయన అన్నారు. లోక్ అదాలత్ రాజీ అనంతరం మళ్లీ ఏ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని, లోక్ అదాలత్ దే తుది తీర్పని ఆయన అన్నారు. లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించు కుని ప్రశాంతంగా ఉండాలని కోరారు. అందరి సహకారంతో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ అన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమబాల, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎ.నర్సింహారావు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొంక వెంకన్న, లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు కుమార్ రెడ్డి, భవానీ, జ్యోతి, సుష్మిత, మల్లేష్, పరమెష్, ప్రభాకర్, రెడ్డిపల్లి సైదులు పాల్గొన్నారు.



# సామాజిక ఐక్యతే పద్మశాలీల బలం

## -పద్మశాలి-పద్మమిత్ర”

## క్యాలెండర్ ఆవిష్కరణ

## -రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

సమాజంలో గౌరవప్రదమైన చేనేత వృత్తి నైపుణ్యం కలిగిన పద్మశాలీ కులంలో జన్మించిన మార్కండేయుడి వారసులమైన మనం అందరం ఐకమత్యంగా సామాజిక సేవా కార్యక్రమాలతో ఏకతాటిపై ముందుకు సాగటమే మన బలమని మన ఐక్యత ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఖమ్మం నగర 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి మరియు జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు లు పేర్కొన్నారు.ఖమ్మం కస్బాబజారు లోని లోహిత రియల్ఎస్టేట్ ఆఫీసులో “పద్మశాలి- పద్మమిత్ర” ప్రతినిధి పంతంగి అశోక్ అధ్యక్షతన జరిగిన “పద్మశాలి - పద్మమిత్ర” కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను కమర్తపు మురళి,బొమ్మ రాజేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు.పద్మమిత్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన అతిథులు కమర్తపు మరళి, రాజేశ్వరరావు లను పద్మమిత్ర ప్రతినిధులు శాలవాలుకప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ పద్మశాలి సమాజాన్ని చైతన్య పరుస్తూ ఐక్యంగా నిలపడంలోనూ దేశవ్యాప్తంగా ఉన్న పద్మశాలీ సంఘాలు చేస్తున్న సేవా కార్యక్రమాలు సంఘాల కార్యకలాపాలు సమాచారాలను వార్తలను సమగ్రంగా క్రోడీకరించి మాస పత్రిక రూపంలో మనకు అందిస్తున్న పద్మమిత్ర యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు.పద్మమిత్ర పత్రిక చాలా విలువైన సమాచారంతో ఆకర్షణీయంగా ఉంటున్నదని పత్రిక నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకున్నదని అందుకోసం ఆర్థికంగా సహకరించగలిగే మన పద్మశాలీయులు అందరూ తప్పకుండా పద్మమిత్రకు ప్రకటనల రూపంలో సహకరించాలని పద్మశాలీల అందరికీ విజ్ఞప్తి చేశారు.2024 నూతన సంవత్సరం క్యాలెండర్ పద్మశాలి కులదైవం మార్కండేయ మహాముని భక్తవత్సలుడైన శివుడి చిత్రపటంతో మరియు వంశవృక్షంతో ఆకర్షణీయంగా రూపొందించారని పద్మమిత్ర యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా మన పద్మశాలీయుల పద్మమిత్ర పత్రిక నిరంతరాయంగా వార్తలను అందిస్తూ,పద్మశాలీల అందరి ఆదరాభిమానాలు పొందిందని,ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో చేస్తున్న పద్మశాలి సేవా కార్యక్రమాలను క్రమం తప్పకుండా పత్రికలో వార్తలుగా పద్మశాలి సమాజానికి తెలియజేయడం చాలా సంతోషదాయకం అన్నారు. నూతన క్యాలెండర్ అందంగా ఆకర్షణీయంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.పద్మమిత్ర మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ,అందుకు అందరం సహకరిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ బండారు శ్రీనివాస్ విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిల్లలమర్రి కొండలరావు దుస్సా సత్యనారాయణ పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి పులిపాటి సంపత్ చందా వీరభద్రం ఉద్యోగ విభాగం ప్రధాన కార్యదర్శి మోరం మధుకర్ పద్మమిత్ర ప్రతినిధి పంతంగి అశోక్ పద్మశాలి సంఘం జిల్లా నాయకులు గుడ్ల శ్రీను,కమర్తపు శ్రీధర్ గుర్రం రవీంద్రనాథ్ యర్రగుంట్ల గురులింగం గుడ్ల వీరభద్రం,మోర పాపారావు,మోర కృష్ణ,పిల్లలమర్రి బాబు,మసనం శివరామకృష్ణ,బీమనపల్లి శ్రీను,గుండు వెంకట్,దుర్గా నాగేశ్వరరావు వర ప్రసాద్ జీవీఆర్ పెంటి వెంకటేశ్వర్లు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలి

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

## వనదేవతలకు ప్రత్యేక పూజలు



**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు ముందుగా ఆదివాసి సంప్రదాయంగా పూజారులు డోలు వాయిద్యాలతో గద్దెల వద్దకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం సమ్మక్క సారలమ్మలకు పసుపు కుంకుమ పూలు పండ్లు నూతన వస్త్రాలు బెల్లం కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు తీర్థ ప్రసాదాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ మారుమూల గ్రామమైన మేడారం లో ఆదివాసీ గిరిజన జాతర దేశానికే తలమానికం,ఈ జాతరను గిరిజనులు గిరిజనేతరులు కలిసి చేసుకోవడం,ఈ వనదేవతల జాతర మన తెలంగాణ లో ఉండడం మన అదృష్టంగా భావిస్తునాన్నారు.తెలంగాణ రాష్ట్రం రాక ముందు నుంచి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో సార్లు మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నామన్నారు.ఈప్పటి కైన కేంద్రం ప్రభుత్వం మేడారం మహా జాతరకు జాతీయ హోదా కల్పించాలని కవిత డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎంపీలు కవిత ,దయాకర్, మాజీ ఎమ్మెల్యే వినయ్భాస్కర్ ములుగు జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు నాగుర్ల వెంకటేశ్వర్లు తాడ్వాయి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దండగుల మల్లయ్య బండారి చంద్రయ్య సర్పంచ్ పోరం అధ్యక్షురాలు గడ్డం అరుణ సర్పంచులు గొంది శ్రీధర్ చిడం బాబురావు ఆలేటి ఇంద్రారెడ్డి రెగ నరసయ్య కొరునిబెల్లి శివయ్య సోమ నాగమ్మ బాపిరెడ్డి పత్తి గోపాల్ రెడ్డి మహిపాల్ రెడ్డి బంగారు సాంబయ్య ,వాలియబి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దొంగలు వస్తున్నారు జాగ్రత్త.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

రైతులు తమ వ్యవసాయ మోటార్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎస్ ఐ పి వెంకట్ రెడ్డి తెలిపినారు. ఈరోజు గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ అందించిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు కు చెందిన ముంగి గోపి, అద్దంకి నాగరాజు తండ్రి దుర్గారావు, అద్దంకి నాగరాజు తండ్రి గోపి, అద్దంకి గురవయ్య, అద్దంకి పుల్లమ్మ, అద్దంకి సుధారాణి అను వ్యక్తులు పగటిపూట ప్లాస్టిక్ బాటిల్స్ మరియు పైపులు ఎరుకుంటున్నాము అని వచ్చి ఇళ్ల బయట ఉండే వస్తువులు దొంగిలిస్తూ గరిడేపల్లి మండలం లక్ష్మి పురం గ్రామానికి చెందిన మన్నెం ప్రభాకర్ రెడ్డి మోటార్ దొంగిలించికొని పోయినారు. అట్టి వ్యక్తులను ఈ రోజు పట్టుబడి చేసి వారినుండి మోటార్ ను మరియు వారు దొంగతనానికి ఉపయోగిస్తున్న ట్రాలి ఆటొ ను సీజ్ చేసి వారిని రిమాండ్ చేసినట్టు యస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపినారు. కావున ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లతే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని తెలిపినారు.

# నూతన సంవత్సర వేడుకలలో శృతి మించితె చర్యలు తప్పవు..నేలకొండపల్లి ఎస్సై బొల్లగాని సతీష్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



నూతన సంవత్సర వేడుకలలో శృతి మించితె చర్యలు తప్పవని నేలకొండపల్లి ఎస్సై బొల్లగాని సతీష్ హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకలను మండలంలో ప్రజలు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపకోవాలని సూచించారు.అనుమతులు లేకుండా మంధు పార్టీ నిర్వహించవద్దని రోడ్లపై ఎలాంటీ న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించవద్దని బైక్ లు సైలెన్సర్ లు తోలగించి శబ్ద కాలుష్యం చేయవద్దని అన్నారు.డంక్ అండ్ డ్రైవ్ సైతం నిర్వహిస్తామని నూతన సంవత్సర వేడుకలు ఇండ్లళ్లో కుటుంబ సభ్యులతో ఆనంధోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. నిభంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు.

# అందరికీ లబ్ధి చేకూర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం-కౌన్సిలర్ చెవిటి లింగం

**చేర్యాల,డిసెంబర్ 30 అక్షిత ప్రతినిధి:**



రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న లక్ష్యం అని కౌన్సిలర్ చెవిటి లింగం అన్నారు. శనివారం చేర్యాల మున్సిపల్ పట్టణ పట్టణంలోని రెండవ వార్డ్ లో మూడవరోజు ప్రజా పాలన దరఖాస్తులను రెండవ వార్డ్ కౌన్సిలర్ చెవిటి లింగం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. చేర్యాల పట్టణ ప్రజలు ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా నేడు అనగా ఈరోజు 31,జనవరి ఒకటో తారీకు నాడు హాలిడే ఉంది కావున చేర్యాల పట్టణ ప్రజలు రెండు రోజులు గమనించగలరు. మరల జనవరి రెండవ తారీఖు నాడు ప్రజా పాలన కార్యక్రమం ఉంటుంది కనుక అప్లికేషన్లు పెట్టుకొని వారు రావాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసర్, ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్, ఆర్పి పోలీస్ సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లయోలా పాఠశాలలో మాక్ అసెంబ్లీ:




**అక్షిత , చిట్యాల**

చిట్యాల పట్టణ కేంద్రంలోని లయోలా పాఠశాలలో శనివారం మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికార పార్టీ నాయకులుగా, ప్రతిపక్ష పార్టీ నాయకులుగా వేషాలు ధరించి ఈ అసెంబ్లీ సమావేశాలలో పాల్గొన్నారు. విద్యార్థులకు వాస్తవికంగా అసెంబ్లీ సమావేశాలలో అధికార, ప్రతిపక్ష నాయకులు ఏ ఏ అంశాలపై ఏ విధంగా చర్చిస్తారు? చట్టాలు ఎలా చేస్తారు? స్పీకర్ పోషించే పాత్ర ఏమిటనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అసెంబ్లీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఎంతో స్ఫూర్తినో%శీ%దారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎన్.ఎఫ్ సుందర్రాజు, ప్రిన్సిపాల్ ఎండి జమీరుద్దీన్, డైరెక్టర్ కిరణ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు..

# ఆరు గ్యారంటీలు పక్కా అమలు

## బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భాగంగా మూడవ రోజు శనివారం పట్టణంలోని 18వ వార్డు సుందర్ నగర్ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరంకుశంగా గడీల పాలన చేసి పేద బడుగు బలహీన వర్గాలను పట్టించుకోకుండా పాలన కొనసాగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినాక సిఎం రేవంత్ రెడ్డి పాలకులము కాదు సేవకులమని చివరి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందినప్పుడే ఆశయం నెరవేరినట్లుగా భావిస్తానని తెలిపారు. అందులో






భాగంగానే ప్రతి పేదవారి దగ్గర అప్లికేషన్ తీసుకొని వారికి సంక్షేమ ఫలాలు అందే విధంగా ఉండాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు అందరూ సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ దరఖాస్తు అప్లికేషన్ ఫార్మ్ లు బయట ఎక్కడ కానరాదని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందని అన్నారు. ఆర్డీఓ బి.చెన్నయ్య మాట్లాడుతూ ఎవరైనా దరఖాస్తు ఫార్మ్ బయట అమ్మినట్టు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ కార్డు లేని వారు దరఖాస్తుతో ఒక తెల్ల కాగితంపై రేషన్ కార్డు అప్లికేషన్ కూడా రాసి ఇవ్వొచ్చన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్ తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మెప్మా పిడి కర్ణాకర్, గాయం ఉపేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు గుంజ చంద్రకళ, శ్రీనివాస్, గంధం రామకృష్ణ, కాంగ్రెస్ వార్డు ఇంచార్జులు కోడిరెక్క ఇంద్రకుమార్, అబ్దుల్లా, విష్ణు, మేప్మ టిఎంసి బక్కయ్య, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా ఆరు గ్యారంటీలు

## మిర్యాలగూడ తుంగపాడు ప్రజాపాలన పరిశీలించిన డీఆర్డిఓ కాళిందిని

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో తుంగపాడు గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మూడో రోజు శనివారం నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాదికారి కాళిందిని పరిశీలించారు. దరఖాస్తు తీసుకుంటున్న తీరును అడిగి తెలుసుకున్నారు. నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, అర్ డబ్లు ఎస్ ఎఇ ఉమామహేశ్వరి, పంచాయతి కార్యదర్శులున్నారు. సుమారు 2,731 మంది 5 గ్యారంటీల కింద దరఖాస్తు చేసుకున్నారని అధికార వర్గాలు తెలిపారు. తడకమల్లలో 839, తుంగపాడులో 358, ఆలగడపలో 802, ఐలాపురంలో 320, చింతపల్లి 412 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిసింది.



# విద్యార్థులు పట్టుదల తో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి...కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి














**కోదాడ అక్షిత ప్రతినిధి**

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ కీలకమైందని, ఆ దశ లో విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎన్. ఆర్. ఎస్ జూనియర్ కాలేజి చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజి వార్షికోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం వెళ్లేందుకు ఇంటర్మీడియట్ కోర్స్ కీలకమని, ఈ దశలో విద్యార్థి చేసే కృషి, ఉన్నత స్థానాలకు ఎదగాలనే పట్టుదల వారిని జీవితంలో ఏ స్థానంలో స్థిర పడాలో నిర్ణయిస్తుందన్నారు. కోదాడ ప్రాంతం లో విద్యార్థులకు నగరాలలోని కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యా బోధన తో పాటు అక్కడి మాదిరిగా సౌకర్యాలు కల్పించేందుకు ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజి ను స్థాపించినట్లు తెలిపారు. తమ ప్రయత్నానికి విద్యార్థులు కూడా సహకరించి, కాలేజ్ లో సౌకర్యాలను వినియోగించుకొని రానున్న పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ నాగేశ్వర రావు, ప్రిన్సిపల్ వేణుగోపాల్, పలువురు లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొన్ని గంటల్లో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతుండగా రాబోయే సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు డాన్సులతో పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని ఇంకా మంచి అలవాట్లు అలవర్చుకుని అవధులులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని మీ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సంతోషపరిచే విధంగా ఉండాలని తెలియజేసారు. గత సంవత్సరం అనుభవాల స్ఫూర్తితో ఈ సంవత్సరం మరెన్నో విజయాలను సాధించి మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు సందేశాన్నిస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ పాత సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని పాత సంవత్సరంలో నేర్చుకోనిన మంచి సంగతులను కొత్త సంవత్సరంలో నేర్చుకొని ముందుకు సాగాలని మీ కలలన్ని నెరవేరాలని కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలియజేస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి చిన్నారులకు పంచారు. హాపీ న్యూ ఇయర్ గుడ్ బై ఓల్డ్ ఇయర్ అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం ప్రసన్నరావు ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

# పేద ప్రజల కోసమే ప్రజా పాలన కార్యక్రమం... కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

పేద ప్రజల కోసమే ప్రజా పాలన, ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిహెచ్ఎంసి అధికారులకు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచించారు , శనివారం సాయంత్రం బోయిన్పల్లి డివిజన్ లోని పలు వార్డు కార్యాలయాల్లో డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య వివిధ శాఖల అధికారులతో కలసి వెళ్లి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజలకి అందాలన్న ఉద్దేశంతోటే ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా తెలియపరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసమే ఆలోచిస్తున్నాడని తెలంగాణ రాష్ట్రం లోటు బడ్జెట్ తో ఉన్నప్పటికీ ప్రజలకి నిజమైన ఫలాలు అందించాలన్న సంకల్పం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పు శెట్టి దినేష్, షేరి సతీష్ రెడ్డి , టిపిసిసి సెక్రెటరీ యాదగిరి,పుష్పారెడ్డి బోయిన్పల్లి డివిజన్ అధ్యక్షుడు మాల్లికార్జున్ యాదవ్, కుక్కల రమేష్ , మహేందర్ ,అనిల్, శ్రీరాములు , రాజు ,అరుణ్, రెడ్డి, అరవింద్ గౌడ్ ,సభ, శ్రావణి, ప్రగతి ,వాసిం , ఇజాజ్ ,అసలం, ఆక్టర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వివేకానంద నగర్ శ్రీ అయ్యప్ప స్వామి వార్షికోత్సవ వేడుకలు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి వివేకానంద నగర్ శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం వారి 32వ వార్షిక పూజా మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులచే ఉదయం లక్ష్మి గణపతి హెూమం, గోమాత పూజ కార్యక్రమం అనంతరం అష్టోత్తర కలశాభిషేకం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ హరిహర పుత్రుని కృప అందరిపై ఉండాలని కోరినట్లు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అలాగే సాయంత్రం 6 గంటలకు కూకట్ పల్లి పురవీధుల్లో అయ్యప్ప స్వామి ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులంతా పార్టీలకతీతంగా ప్రజలతో మమేకమై పనిచేసినపుడే అభివృద్ధి....ఎమ్మెల్యే...






**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

హ్యాట్రిక్ గెలుపు ఆనంతరం మొదటిసారి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు.సాధర స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించిన. కౌన్సిల్ సభ్యులు, ఉద్యోగులు..545.50 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపిన. కౌన్సిల్.దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద.ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మూడవ సారి భారీ మెజారిటీతో రాష్ట్ర స్థాయిలో అఖండ విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానందకి కౌన్సిల్ సభ్యులు, అధికారులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద.మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులంతా ప్రజల్లో తిరుగుతూ పార్టీలకతీతంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసినపుడూ ప్రజల మన్నలను పొందవచ్చున్నారు. ప్రజల్లో, ప్రజలతో మమేకమై ప్రజల కోసం పనిచేసే నాయకుడికి ఓటమి. ఉండదనడానికి నిదర్శనం ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ లో మూడవసారి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడమేనన్నారు. అనంతరం ఎమ్మెల్యే.విజయ రహస్యం అడిగిన కౌన్సిలర్లతో సరదాగా మాట్లాడుతూ రోజూ ఉదయం వ్యాయామం.ధ్యానం చేయడం మన దగ్గరకు వచ్చిన ప్రతీ ఒక్కరిని ప్రేమతో పలకరించి సమస్యను తీర్చడమే తన విజయ రహస్యమని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, దుందిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ ఎమ్మార్వో సుచరిత.కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మండల విద్యాధికారి గురువారావుకు ఘన సన్మానం - స్థానిక జడ్పిటిసి ఏవి రెడ్డి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన ఎలికట్టే గుర్వారావు గత సెప్టెంబర్ మాసంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లడం జరిగింది. శనివారం పసునూరు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, పసునూరు సర్పంచ్ పోగుల దివ్య గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిదులుగా పాల్గొని ఆయనను సన్మానించారు. గుర్వారావు పసునూరు ప్రధానోపాధ్యాయుడిగాను నాంపల్లి, చండూరు, చింతపల్లి, మర్రిగూడ ఇటీవల నూతనంగా ఏర్పడిన గట్టుప్పల మండలాలకు ఐదు సంవత్సరాలుగా మండల విద్యాధికారిగా ఆయన అదనపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాలకు, మండలానికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. గుర్వారావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులతో మండలంలోని ప్రజాప్రతినిధులు పలువురుతో ఉన్న సంబంధాలను ఆయన స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. నాంపల్లి మండలం తో తనకున్న అనుబంధం ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ప్రస్తుతం ఆయన ఇవే మండలాలకు మండల విద్యాధికారిగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో పసునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ యుగంధర్, ముష్టిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి డి విజయశ్రీ,, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషను లో సమావేశం... డి.సి.పి వేణు గోపాల్ రెడ్డి.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా 31 వ తేదీ రాత్రి 8.00 గంటల నుండి జనవరి 01 వ తేదీ ఉదయం వరకు నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ తో సహా అన్ని ఫ్లై ఓవర్ ల పై విమాన శ్రయానికి వెళ్ళే వాహనాలకు తప్ప మిగితా వాహనాల రాకపోకలు నిలిపి వేస్తున్నామని మేడ్చల్ డివిజన్ ట్రాఫిక్ డి.సి.పి వేణు గోపాల్ రెడ్డి తెలిపారు.ప్రజలు సామాజిక బాధ్యత వహిస్తే రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండే అవకాశాలు చాలా మెండుగా ఉన్నాయని తెలిపారు.కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రజలు,వాహనదారులు రోడ్లపైకి వచ్చేటప్పుడు సామాజిక బాధ్యత పాటించాలని అలాగే నూతన సంవత్సర వేడుకల్లో యువత మద్యం సేవించి వాహనాలను నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఒక వేళ మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా నియమ నిబంధనలు పాటించకుండా వెళ్ళే వాహనదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఒకరు వాహనం అజాగ్రత్త నడిపితే ఇంకొకరి ప్రాణాలకు ముప్పు ఉండవచ్చని అన్నారు. ఓ వ్యక్తి ప్రమాదంలో మృతి చెందితే సదరు వ్యక్తి కుటుంబం రోడ్డుపై పడుతుందని, ఒకరి నిర్లక్ష్యంతో మరొకరు ఇబ్బందుల పాలవుతారని డిసిపి చెప్పుకొచ్చారు.డిసెంబర్ 31 రోజున 12 బృందాలతో పటిష్ట డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయనున్నట్లు అడిషనల్ డి.సి.పి మీడియా సమావేశంలో వెల్లడించారు.ప్రజలు శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, మద్యం సేవించి రోడ్లపైకి రావద్దని ఆయన హెచ్చరించారు..అర్ధరాత్రి ఎవరైనా కేకులు కట్ చేసిన, టపాసులు/ బాణసంచా పేల్చిన,బైక్ ర్యాలీ లు చేసిన సి.సి కెమెరా ద్వారా వారిని కనుగొని కేసులు నమోదుచేస్తామని అన్నారు. సమావేశంలో కూకట్ పల్లి ట్రాఫిక్ సి.ఐ ,యస్. ఐ లు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు..

# అభిమానం బ్రతికే ఉంది అని నిరూపించిన అభిమాని

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 30**

ఎన్నికల్లో తమ నాయకుడు జనంపల్లి అనురుధ్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన నేపథ్యంలో యాదగిరి గుట్టకు మొక్కు తీర్చుకునేందుకు జడ్చర్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు



ఓబీసి సెల్ కాంగ్రెస్ పార్టి జెడ్చర్ల మున్సిపల్ అధ్యక్షుడు అనుప కృష్ణయ్య , మున్సిపల్ సెక్రటరీ ఎర్ర ఆనంద్ యూత్ కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి లు యాదగిరిగుట్టకు పాదయాత్రగా బయలుదేరారు ఈ మేరకు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామానికి శనివారం చేరుకున్న పాదయాత్రను గ్రామంలోని పలువురు నాయకులు స్వాగతం పలికారు వారికి ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డి పై ఉన్న అభిమానానికి వారినిఅభినందించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యే గా గెలుపొందిన మా అభిమాన నాయకుడు అనిరుథ్ రెడ్డి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ యాదాద్రి లక్ష్మి నరసింహ్మా స్వామి వారి వద్దకు పాదయాత్రగా బయలుదేరుతున్నామని నూతన సంవత్సరం రోజు దర్శనం చేసుకొని మొక్కును తీర్చుకుంటామని అన్నారు.

# అర్హులందరికీ 6 గ్యారంటీల పథకాలు అందేలా చూస్తా: ఎమ్మెల్యే

**అక్షిత, చిట్యాల**

అర్హులైన ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలను అందిస్తుందని నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని పెద్దకాపరతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎలాంటి పక్షపాతం లేకుండా నిజమైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ అభయ హస్తం లో భాగంగా దరఖాస్తులను చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీడీవో లాజర్, సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, ఎంపీటీసీ ముద్దసాని నీత రమణారెడ్డి, ఉప సర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ కందిమల్ల రేణుక శిశుపాల్ రెడ్డి, నీలకంఠం నరేష్, నీలకంఠ లింగస్వామి, తెల్సూరి సైదులు తదితరులు పాల్గొన్నారు..



# గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

## - స్థానిక తాసిల్దార్ దేవర సింగ్ - స్థానిక సర్పంచ్ దామెర యాదగిరి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను శనివారం నాడు మండలంలోని రేవల్లి, తిరుమలగిరి, నవ్విళ్ళగూడెం, దామెర గ్రామాలలో ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.దామెర గ్రామంలో నాంపల్లి తాసిల్దార్ దేవర సింగ్ స్థానిక సర్పంచ్ దామెర యాదగిరి పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులకే ప్రభుత్వ ఫలాలు అదే విధంగా చూసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దామెర ఉత్తరయ్య, మమతరాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్వాడి టీచర్స్ పోలగొని భాగ్యమ్మ, తల్లోజు యాదమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ మంగి పద్మ, ఆశ వర్కర్ బస్సుల రమాదేవి గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ పురపాలక లో సాధారణ సర్వ సభ సమావేశం...

## -ఎమ్మెల్యే..చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**






దుండిగల్ పురపాలక కార్యాలయం లో చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ.అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వ సభ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి.వివేకానంద రూ.545.50 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపిన కౌన్సిల్.ప్రణాళిక పద్ధతిలో పనులను పూర్తి చేయాలని అధికారులను సూచించారు. అనంతరం.హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా. రాష్ట్రంలోని భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కౌన్సిల్ సభ్యులందరూఎమ్మెల్యేకు శాలువాలు.గాజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుడుం పద్మారావు,కమీషనర్ కే.సత్యనారాయణ.రావుదుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్. సుచరిత, సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు పురపాలకసిబ్బంది పాల్గొన్నారు..

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ వార్షికోత్సవ వేడుకలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో "శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి" దేవాలయంలో మొదటి వార్షికోత్సవంను పురస్కరించుకొని ముఖ్య అతిధులుగా హాజరైన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్బంగా ఆలయంలో సుదర్శన హెూమం నిర్వహించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు కార్పొరేటర్ ని శాలువాతో పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా రాగం నాగేందర్ యాదవ్ భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ కుమార్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వీరేష్, సుమంత్ కుమార్, రమేష్, వీరయ్య, శ్రీనివాస్, రాము, గోపాల్ యాదవ్, రాఘవేందర్, దామోదర్, చిరంజీవి, రాములు, వెంకటేష్, కాసినాథ్, చంద్రశేఖర్, నరేష్, రాములు, శ్రీనివాస్, సౌజన్య, భాగ్యలక్ష్మి, శశికళ, కుమారి, కళ్యాణి, లక్ష్మి, రమాదేవి, సుధారాణి, స్వరూప పాల్గొన్నారు.

# సత్తా చాటాలి మొదటి స్థానంలో నిలువాలి...

## కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మాస్టర్ అథ్లెట్ రాష్ట్ర స్థాయి పోటీ ల్లో రంగారెడ్డి మాస్టర్ అథ్లెట్ సత్తా చాటాలని మాస్టర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు . చందానగర్ పిజెఆర్ స్టేడియంలో నిర్వహించిన మాస్టర్స్ ఏంపిక కార్య క్రమంకు కొండ విజయ్ కుమార్ ము ఖ్య అతిదిగా పాల్గొన్నారు.30,31 తేదిల్లో గచ్చిబౌలి స్టేడియంలో చేప డుతున్న రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లె టిక్ పోటీల్లో పాల్గొనే రంగారెడ్డి జిల్లా టీం సభ్యుల ఏంపికతో పాటు ఏంపి కైన వారికి ట్రాక్ సూట్లను సెక్రటరీ సురేందర్, ట్రెజరర్ స్వాగతిస్తే కలిసి కొండ విజయ్ అందచేయడం జరి గింది.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం




**అక్షిత ప్రతినిధి తుర్కయంజాల్**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ మీటింగ్ లో మున్సిపాలిటీ చైర్మన్ అనురాధరాంరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌ: ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు.ఎమ్మెల్యేగారు మాట్లాడుతూమున్సిపాలిటీ లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి ,ఖర్చు ల వివరాలు తెలుసుకోని ఇంకా కావల సిన నిధుల గూర్చి అధికారులు మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించడం జరిగింది అదే విధంగా ప్రతి ఒక్కరు భాద్యత యుతంగా పని చేస్తూ ప్రజలకు అందుబాటులో వుండాలని తెలియజేసారు... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా చేపట్టి ఆరు గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ అత్యంత జాగ్రత్తగా చేయాలని ప్రభుత్వం ఫలాలు ప్రతి ఒక్కరికి చేర్చి విధంగా పనిచేయాలని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్మన్ మల్ రెడ్డి అనురాధరాంరెడ్డిగారు ,వైస్ చైర్మన్ , కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ




**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

పటాన్ చెరు మండలం పోచారం గ్రామంలో ప్రజా పాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఈరోజు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు సైన్స్%డ% టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ మరియు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి రసీదులను వారికి అందజేశారు. ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రారంభించిన పిన్నింటి స్టాన్లీ

చేర్యాల,డిసెంబర్ 30 అక్షిత ప్రతినిధి: హైదరాబాదులోని బంజారాహిల్స్ లో గల "నిరీక్షణ గాస్పుల్ చర్చి " వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రారంభించి,భువనగిరి పట్టణ మరియు భువనగిరి మండల సిసిఓసి కమిటీ కి నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేయడం జరిగింది. అనంతరం స్టాన్లీ మాట్లాడుతూ ప్రజలందరికి ఈ నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో సిసిఓసి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ మహిళ -శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.

**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ %డ% మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ %డ% మహిళ -శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మండలంలోని పసరా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని మంత్రి సూచించారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని, గ్రామంలోని ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు.ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యాసంగి సీజన్ నుంచి రైతులకు ధాన్యం తరుగు జర్గకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు సులువు గా సేవలు అందించడం కోసమే ప్రజాపాలన కార్యక్రమమం తీసుకొచ్చాం అని అన్నారు. 317 జి ఓ వల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు అని త్వరలోనే ఆ జి ఓ రద్దు చేస్తున్నాం అని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రాంగణాన్ని పరిశీలించారుఅంతకుముందు మండలంలోని రాఘవపట్నం - మేడారం వంతెనను పరిశీలించి మరమ్మతుల నిర్మాణం పనులు ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మరమ్మత్తుల కోసం 40 లక్షల రూపాయలు కేటాయించారు. గ్రామ శివారు లోనున్న శ్రీ సమ్మక్క - సారలమ్మ దేవాలయను సందర్శించి, గుడి నిర్మాణానికి 5 లక్షలు మంత్రి మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటిడిఏ పిఓ అంకిత్ , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , డి డబ్ల్యు ఓ అధికారి ఈ పి ప్రేమలత పసర సర్పంచ్ ముద్ద బోయిన పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు.

**సిద్ధిపేట డిసెంబర్ 30 అక్షిత న్యూస్.**

సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సిద్ధిపేటలోని మినర్వా గ్రాండ్ హోటల్లో కొమురవెల్లిలో మల్లన్న కళ్యాణంపై రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి కొండా సురేఖ తొలిసారిగా సిద్ధిపేటకు రావడంతో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి సిద్ధిపేటలో జరుగుతున్న పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ రషడ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలంతా దరఖాస్తు చేయాలి

## -బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలంతా దరఖాస్త్ చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ప్రజా పాలన ఆరు గ్యారెంటీలు అమలులో భాగంగా ఖమ్మం నగరం మధుర నగర్ రోడ్ గొల్లగూడెం స్కూల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.ఈ సంధర్బంగా ప్రజలకు సహాయ సహాకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావెద్ బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ కమతం రామకృష్ణ పారుపల్లి చలపతి బడే సాహెబ్ వడ్డం సత్యనారాయణ మూడు ముంతల గంగరాజు వాసిరెడ్డి భరత్ అడపా కృష్ణయ్య తదితురులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర డైరీ - క్యాలెండర్ ఆవిష్కరణ హజరైన న్యాయముర్తులు, న్యాయవాదులు,

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కూకట్ పల్లి కోర్టులోని బార్ అపోషియేషన్ కార్యలయంలో 2024 నూతన ' సంవత్సర డైరి, క్యాలెండర్ ను జిల్లా అదనపు. న్యాయముర్తులు కళ్యాణ్ చక్రవర్తి. పావని లు ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెజ్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అన్యక్షుడు. పి. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతు. కొత్త సంవత్సరంలో న్యాయవాదులకు మంచి జరగాలని అధిలాషించారు. కూకట్ పల్లి కోర్టు ఈకొత్త సంవత్సరంలో నూతన సొంత భవనానికి మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయముర్తులు, న్యాయవారులు పాల్గొన్నారు. బార్-అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు మల్లేష్, హరిశంజ్ రెడ్డి డెవిడ్ రాజు, హర్ష వర్షన్ రెడ్డి థ్రిలల్ లడ్డేప్పు, చంద్రశేఖర్, శేఖర్ గౌడ్, శ్వేత, లాలాబేళ్ తదితరులు పాల్గోన్నారు.



# ప్రజా పాలనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

## -జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల,డిసెంబర్ 30 అక్షిత ప్రతినిధి:**



ప్రజాపాలన కార్యక్రమంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి, వచ్చే6వ తేది వరకు సమయం ఉందని ఎవరూ ఆందోళన చెందవద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల మండలంలోని ముత్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లా సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో మరియు అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ముందుగా నిరుపేదలకు అందేలా చూడాలని , ప్రజలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు.అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరాలి. ప్రజలకు అప్లికేషన్ విలో సహాయం చేయండి.ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు సహాయం చేస్తున్నారు.అప్లికేషన్ పెట్టేటప్పుడు తప్పులు ఉన్నాయి.సమయం లేదు రాదని ఇబ్బంది పెట్టకుండా ప్రజాప్రతినిధులు సహాయం చేయాలి.అలాగే అధికారులు కూడా పూర్తి సహకారం అందించాలన్నారు. అప్లికేషన్ ఫారం కరెక్ట్ గా ఉండేటట్లు అధికారులు ప్రజా ప్రతినిధులు దగ్గర ఉండి చూసుకోవాలి.కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేసేందుకు కొత్తగా అప్లికేషన్ లు తీసుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మధ్యవర్తులు లేకుండా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసి చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, గ్రామ సర్పంచ్ పి ఎల్లారెడ్డి,ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్, మండల తాసిల్దార్ రాజేశ్వరరావు. మరియు తదితర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రావుస్ ఈ ఎన్ టి ఆసుపత్రి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా కాక్లియర్ ఇంప్లాటేశన్ సర్జరీ...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

వినికిడి లేని మాటలు రాని పిల్లలకు 10 లక్షల విలువ చేసే కాక్లియర్ ఇంప్లాటేశన్ సర్జరీని కెపిహెచ్బి కాలనీలోని రావు ఇఎన్టి ఆసుపత్రి వైద్యులు ఉచితంగా సర్జరీ చేయనున్నట్లు తెలియజేశారు. దురదృష్టవశాత్తు కొంతమంది పిల్లలు పుట్టుకతోనే మూగ, చెవిటి వాళ్లుగా జన్మించడం వల్ల వారి తల్లిదండ్రులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి



చిన్నారులకు పది లక్షల విలువచేసే వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు డాక్టర్ రావు ఇఎన్టి ఆస్పత్రి ముందుకు వచ్చింది. కొన్ని ప్రత్యేకమైన పథకాల ద్వారా ఉచితంగా సర్జరీ నిర్వహించనున్నట్లు డాక్టర్ రావుస్ ఈఎన్టి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రావు శ్రీ తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్: 9406778899కు సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.